# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - నవంబర్ 02 - 2024 - పేజీలు 13


## 1.25 కోట్లతో ఆలయ పునరుద్ధరణకు భూమిపూజ



**ధర్మవరం, నవంబర్ 1, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో ఉన్న అతి పురాతనమైన పాండు రంగ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులను మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఈ ఆలయం, భక్తుల కొరకు ప్రాముఖ్యత కలిగి ఉంది. అలాగే, మంత్రి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పునరుద్ధరణ పనులను శాస్త్రీయంగా ప్రారంభించారు. ఈ పనులు ?1.25 కోట్లతో చేపట్టబడ్డాయి, ఇవి ఆలయ స్వరూపాన్ని మెరుగుపరిచి భక్తులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అనేక మంది భక్తులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఆలయ పునరుద్ధరణ పూర్తయిన తర్వాత, ఇది ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా మరింత ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ పునరుద్ధరణతో పాటు, ఆలయ చరిత్రను పునరుద్ధరించడం, భక్తుల ఆకర్షణను పెంచడం లక్ష్యంగా పెట్టారు అని పేర్కొన్నారు.






## బాబు పాలనలో రైతన్న దగా

- కరువు మండలాల ప్రకటనలో ప్రామాణికత ఏది?
- ఉమ్మడి అనంతలో ఖరీఫ్‌లో పూర్తిగా దెబ్బతిన్న పంటలు
- 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తే ఎలా?
- ఖరీఫ్ సీజన్‌లో 50 రోజులు వానచినుకే లేదు..!
- తక్షణం 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు తెలుసుకోండి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్



**అనంతపురం, నవంబర్ 01, మనంన్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రైతాంగం ప్రకృతి చేతిలోనే కాదు.. ముఖ్య మంత్రి చంద్రబాబు చేతుల్లోనూ దగా పడ్డారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గతంలో వ్యవ సాయం దండగ అని చెప్పిన చంద్రబాబు, ఆ తర్వాత తాను మారిన మనిషిని అని ప్రకటించు కున్నారని గుర్తు చేశారు. కానీ చంద్రబాబు మారలేదని, రైతాంగాన్ని ఆదుకునే విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. శు క్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల నుంచి రైతుల సమ స్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే వ్యవసాయం క్రమంగా తగ్గుతోందని, చంద్ర బాబు నిర్వాకం వల్ల వ్యవసాయాన్ని వదిలిపెట్టే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని తెలి పారు. ఖరీఫ్‌లో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ దెబ్బతిన్నాయ న్నారు. ముంగారులో వేసిన రైతులు మాత్రమే పంటలను నిలుపుకున్నారని.. జూలైలో అసలు పంటలు వేయలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇలాంటి నేపథ్యంలోనే అనంతపురం జిల్లాలో 7మండలాలు, సత్యసాయి జిల్లాలో 10 మండ లాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతు లు దులుపుకోవడం భావ్యం కాదన్నారు. తక్షణం ఉమ్మడి అనంతలోని 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. కరువు మండలాలుగా ప్రకటించడం వల్ల ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు ఇతరత్రా ప్రయోజనాలు చేకూ రుతాయన్నారు. కేంద్ర బృందం కూడా పర్య టించి రైతులకు ఆర్థికంగా ఆదుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కరువు మండలాల ప్రకటన విషయంలో ప్రభుత్వం తీసుకున్న ప్రామాణికాలు రైతులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది జూలైతో పాటు ఆగస్టు 20వ తేదీ వరకు ఎక్కడా వర్షాలు కురవలేదన్నారు. ఆగస్టు చివర్లో వర్షాలు పడ్డాయని చెప్పారు. మొత్తంగా ఖరీఫ్ సీజన్ నాలుగు మాసాలు కలుపుకుని 35 శాతం అధిక వర్షపాతం నమోదైందని అన్నారు. ఇలాంటి తరుణంలో కేవలం 17 మండలాల్లో మాత్రమే కరువు ఉందని ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ

-మిగతా 2లో



7 నెలల చిన్నారికి

## నోబుల్ వరల్డ్ రికార్డ్

**300 ఫ్లాష్ కార్డ్సను అలవోకగా గుర్తించిన చిన్నారి హాన్విక**

**చిన్నారి హాన్వికాను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రామగిరి, నవంబర్ 1 మనంన్యూస్ :**

7 నెలల వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచి నోబుల్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారి హాన్వికాను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు.

-మిగతా 7లో

## విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు..



- విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకోవాలి
- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలి
- బుక్కపట్నం మండల డైట్ కళాశాల ను సందర్శన
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె
- ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం పలికిన డైట్ విద్యార్థులు

**బుక్కపట్నం, నవంబర్ 1, మనంన్యూస్ :** విద్యతోనే ప్రతి మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బుక్కపట్నం మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ డైట్ కళాశాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి సందర్శించారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యేకి, మాజీ మంత్రికి డైట్ కళాశాల విద్యార్థులు, డైట్ కళాశాల సిబ్బంది అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో మనిషి బాగా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. డైట్ కళాశాల విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాన్ని సులువుగా పొందవచ్చని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించాలంటే విద్యార్థులకు అనుగుణంగా విద్యా బోధన చేయాలని అన్నారు పాఠశాలకు విద్యార్థులు క్రమంగా రావాలంటే విద్యార్థులకు తగ్గట్టుగా విద్యాబోధన సాగించి వారిలో మంచి ఉపాధ్యాయుడిగా ముద్ర పడేలా బలమైన నమ్మకం కలిగించాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అతి త్వరలో మెగాడీఎస్సీని నిర్వహిస్తోందని అందులో ప్రతి ఒక్కరు ప్రథమ స్థానంలో విజయం సాధించి ఉపాధ్యాయ వృత్తిని పొందాలన్నారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నిరుద్యోగులకు

-మిగతా 2లో

## 100 శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**వజ్రకరూరు, నవంబర్ 01, మనంన్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం వజ్రకరూరు మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీలో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను తొలి రోజే పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే

-మిగతా 2లో

# గోరంట్లలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళి

**గోరంట్ల, నవంబర్ 01, మనంన్యూస్ :**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవోప ఆధ్వర్యంలో ఆవోపకమిటీ సభ్యులు గోరంట్ల పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవోపకమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని మహా పురుషుడు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని,స్వాతంత్ర్య సమరయోధుడు జతిన్‌దాస్ తరువాత అత్యంత సుదీర్ఘ కాలం నిరాహార దీక్ష చేసిన వారు అమరజీవి పొట్టి శ్రీరాములని, పొట్టి శ్రీరాములు చిన్నతనం నుండే గాంధీజీ ఆశయాలను పుణికిపుచ్చుకుని దేశభక్తితో ఉద్యమాల్లో పాల్గొన్నారని, శ్రీరాములు జీవితపు చివరి దశలో నెల్లూరులో వుంటూ హరిజనోద్ధరణకు నిర్విరామంగా పనిచేశారని, హరిజనోద్ధరణకు అందరూ పూనుకోవాలని వ్రాసిన అట్టలను మెడకు, వీపుకు తగిలించుకుని ప్రచారం చేసేవారని,త్యాగమే ధనంగా పెరిగిన ఆయన ముతక ఖద్దరు దుస్తులు ధరించి, నెల్లూరు పట్టణ వీధుల్లో దయగలవారు పెట్టిన ఆహారంతో బ్రతికారని,. కాళ్లకు చెప్పులు గాని, తలపై గొడుగుగాని లేకుండా మండుటెండల్లో తిరుగుతూ జాతీయ ఉద్యమ ప్రచారం చేసేవారని, ఆయన పదవులకోసం, కీర్తి ప్రతిష్ఠల కోసం ఏనాడూ పోరాడలేదని, గాంధీజీ బోధించిన సత్యాహింసలు, హరిజనోద్ధరణ ఆయన జీవితాశయాలు. మిత్రుల వత్తిడిని కాదనలేక కొంత కాలం ఆంధ్రరాష్ట్ర గాంధీ స్మారక సంఘ కార్యదర్శిగా పనిచేశారని, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పట్ల ప్రదర్శిస్తున్న సవతి తల్లి దృష్టిని ఆయన గమనించారు. మద్రాసు నగరంపై ఆంధ్రులకు హక్కు వున్నదని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వల్లనే ఆంధ్రులు బాగుపడగలరని ఆయన భావించారు. 1952 అక్టోబరు 19వ తేదీన మద్రాసులోని మైలాపూర్‌లో బులుసు సాంబమూర్తి సభలో 4వ సారి నిరాహారదీక్షకు పూనుకున్నారని,ఆ దీక్ష



అవిచ్ఛిన్నంగా సాగింది. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుండి పోయింది. ప్రజల్లో ఆందోళన పెరిగింది. తనకు స్పృహ తప్పిన పక్షంలో తన వ్రతానికి భంగం కలిగించే విధంగా ఎట్టి పని చేయరాదని ఆయన శాసించారు. ఆంధ్రనాయకులు దేశాధినేతలకు విన్నపాలు పంపారు. కేంద్రప్రభుత్వం చూస్తూ వుండిపోయింది. చివరకు ఆ దధీచి 1952 డిసెంబర్ 15వ తేదీన ప్రాణత్యాగం చేశారు.శ్రీరాములు మరణవార్త మెరుపుతీగలా దేశమంతటా వ్యాపించింది. ఆంధ్రుల సహనం హద్దులు దాటి విశృంఖలంగా దౌర్జన్యానికి దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రజా ప్రభంజనానికి ఎదురు నిలువలేక ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర స్థాపనకు అంగీకరించింది. 1953 అక్టోబర్ 1 వ తేదీన కర్నూలు రాజధానిగ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని,ఆంధ్రుల అంతిమ లక్ష్యమైన ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ రాజధానిగా అవతరించింది. మైలాపూర్ రాయపేట హైరోడ్‌లోని 126 నంబర్‌న పొట్టి శ్రీరాములు కన్నుమూసిన ఇంటిని ఆ త్యాగమూర్తి స్మృతిచిహ్నంగా మన రాష్ట్ర ప్రభుత్వం కాపాడుతూ వుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవోపా కమిటీ సభ్యులు సుకుమార్ గుప్తా, శబరీష్, బైసాని రాజేష్, రవితేజ, టీచర్ రమేష్, బాలాజీ, మితిలేష్, గ్యాస్ రాము, సురేంద్ర, చిమిరాల శ్రీనివాసులు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ




**శింగనమల, నవంబర్ 1, మనంన్యూస్ :**

శింగనమలలో దీపం 2 ఉచిత గ్యాస్ పంపిణీ పథకం క్రింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ 6 పథకాలలో భాగంగా సింగనమల మండల కేంద్రంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం సింగనమల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఆర్డీవోవసంత బాబు మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి ఎమ్మార్వో బ్రాహ్మయ్య ఎంపీడీఓ నిర్మల కుమారి సింగనమల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు మిగిలిన సూపర్ 6 హామీలు కూడా అతి త్వరలో ఒక్కొక్కటి అమలు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్టీయార్ భరోసా పెన్షన్లు 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచి ఇప్పటికే గత 4 నెలలుగా అందజేస్తున్నారని అదేవిధంగా చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చుకుంటూ వస్తున్నారని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పటిస్తున్నారని దీనిని గమనించి ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త చంద్రబాబు నాయుడు అమల చేసే పథకాలను ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు..

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే తట్టు పరీక్షలు నిర్వహించి అతి త్వరలో డీఎస్సీ పరీక్ష విడుదల కానున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి విద్యనభ్యసించి ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడితే భవిష్యత్తులో ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆయన పేర్కొన్నారు. అందుకు తన జీవితమే చక్కని ఉదాహరణ అన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను బాగా కష్టపడి చదివి ఒక అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించి రాత్రింబవళ్లు కష్టపడి విద్యాబోధన చేసి అంచలంచేలుగా ఎదుగుతూ నేడు రాజకీయ రంగంలో ఒక ఉన్నతస్థాయికి ఎదిగానని గుర్తు చేశారు. భవిష్యత్తులో మీరు కూడా కష్టపడి జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం డైట్ కళాశాల విద్యార్థులతో ఎమ్మెల్యే విడిగా మాట్లాడారు. జీవితంలో మీరు ఇంత చిన్న వయస్సులో ఎందుకు రాజకీయాల్లోకి రావాలని అనుకున్నారు అని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పందించి, రాజకీయాలపై తనకు ఎలాంటి ఆసక్తి లేదన్నారు. దేవుడు రూపంలో నాకు అదృష్టం వచ్చిందన్నారు. మరో విద్యార్థి ప్రశ్నబీ చిన్న వయస్సులో రాజకీయాల్లోకి వచ్చి జీవితంలో ఎలాంటి అనుభూతి పొందుతున్నారని అడిగారు. దీనికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి విద్యార్థి దశలో ఉన్నప్పుడే విద్యతోనే లైఫ్ ఎంజాయ్ చేశానని, ప్రస్తుతం రాజకీయంలో తన జీవితాన్ని ప్రజల కోసం సేవ చేస్తూ మంచి అనుభూతిని పొందుతున్నానని ఇదే నా ఎంజాయ్ అంటూ వారి ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులు చప్పట్లతో ఎమ్మెల్యేని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణ డైట్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం పెన్షన్ల పంపిణీకి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో పెన్షన్ల పంపిణీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పెన్షన్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మీకు ఎప్పటినుంచి పెన్షన్లు వస్తున్నాయి, ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందిస్తున్నారా అంటూ పలు వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, ఎంపిడిఓ రవిప్రసాద్, ఎస్ఐ ఖాజా హుస్సేన్, ఈఓఆర్డీ దామోదర్ రెడ్డి, ఏఓ శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు పాలనలో రైతన్న దగా

(మొదటి పేజీ తరువాయి)

అందించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యల కారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 46 మండలాల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఉమ్మడి అనంతలోని ముగ్గురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటన చేయించి ఇతోధికంగా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తయిందని, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. చివరకు పశుగ్రాసం కూడా దక్కేలా లేదని తెలిపారు. సమస్యలపై ప్రతిపక్షాలు మాట్లాడితే విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. జిల్లాలో వేరుశనగ పంట మాత్రమే కాకుండా ఆముదం, పత్తి, మిర్చి ఇతరత్రా పంటలతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులంతా పునరాలోచన చేసుకుని రైతాంగాన్ని ఆదుకునేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిస్టాపనలో పలువురు



**అమరాపురం, నవంబర్ 01, మనంన్యూస్ :**

అమరాపురం మండలం, వలస పంచాయతీ విరుపసముద్రం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిస్టాపనలో ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు, టిడిపి ఇంచార్జి తిప్పేస్వామిలు ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి విగ్రహంనకు పూలమాలలు వేసి పూజలు జరిపించారు. తమ ఆహ్వానం మన్నించి వాల్మీకి విగ్రహ ప్రతిస్టాపన, జయంతి వేడుకలకు హాజరైన వారిని వాల్మీకి మహర్షి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి సోదరులు శాలువా కప్పి, పూలమాలవేసి మెమోంటోనందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప,మాజీ సర్పంచ్ రాధ చంద్రశేఖర్ గౌడ్, వాల్మీకి సంఘం నాయకులు (ఎంపీటీసీ) నగేష్,మంజునాథ్ తదితరులు నాయకులు, వాల్మీకి సోదరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పామిడి వీరా స్వగృహానికి స్వామీజీ




**పామిడి, నవంబర్ 01, మనంన్యూస్ :**

మండల పరిధిలోనీ పట్టణంలో ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా స్వగృహం నందు శ్రీ శ్రీ శ్రీ పరమపూజ్య జగద్గురు వాల్మీకి ప్రసన్నాంద పురి మహా స్వామీజీకి స్వాగతం పలికిన ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ లిఖిత అలాగే వారి రాత్రి అతిద్యానికి అన్ని సమకూర్చి అలాగే ఇవాళ జరిగే వాల్మీకి సోదరులందరు ఆహ్వానితులేనని పామిడి వీరా, పట్టణ వాల్మీకి సోదరులు అందరికీ తెలియజేశారు.

# శింగనమల మండలం కరువు మండలంగా ప్రకటించాల్సిదే..

## సీపీఐ జిల్లాకార్యదర్శి సి.జాఫర్




**శింగనమల, నవంబర్ 1, మనంన్యూస్ :**
జిల్లా రైతాంగాన్ని అధుకోవడములో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా విపలమయ్యాయి రైతుల నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఉత్తుత్తి వాగ్దానాలతో నట్టేటముంచుతున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదన్న విషయం కళ్లెదుటే కనపడుతోందని శు క్రవారం శింగనమల సీపీఐ మండలసమితి జనరల్ బాడీ సమావేశములోసీపీఐ జిల్లా కార్యదర్శీ సి.జాఫర్ మాట్లాడుతూ.. అనంతరం జిల్లాలో 31మండలాలు కరువు కోరలలోఉంటే 7మండలాలను మాత్రమే కరువు మండలాలుగా మాత్రమే ప్రకటించడం మిగతా మండలాలను తీవ్ర అన్యాయం చేయడమే దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పటికైనాకూటమి ప్రభుత్వం స్పందించి మిగతా24మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయకచర్యలు ప్రకటీంచాలి, రైతులు తీసుకున్న ఋణాలు మాఫిచేయాలి, తుంగభద్ర, పెన్నా, కృష్ణ వర్షాభావం ఎక్కువ అవ్వడంతో నీటి ప్రవాహం పరుగులు తీస్తోందన్నారు. వీటి ద్వారా వచ్చే లక్ష క్యూసెక్కుల నీరు ఏటి పాలవుతోందన్నారు. ఈ నీటిని సముద్ర పాలు కాకుండా ఒడిసి పట్టుకోవడానికి ఏం మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కాలవలు వెడల్పు చేస్తామంటారే తప్ప అధికారంలో రాగానే ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హెచ్.ఎల్.సి కెనాల్ కు సంబంధించి దాదాపు 86 కిలోమీటర్ల కాలువ వెడల్పు సంబంధించి 14 సం కాలం నుంచి ఏ మాత్రం నిధులు కేటాయించడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద మూడు లక్షల 50వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నా కూడా కాలువలులేకుండా ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత సుఖీభవ పథకం కింద పంట సహాయం20వేలు చేస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. జిల్లాలో 14 వేల మంది రైతులకు సరైన పత్రాలు లేవని 22 కోట్ల పంటనష్టపరిహారము ఇవ్వకుండా కాలయాపనచేస్తున్నారు రాయలసీమ ప్రాజెక్టులకు రానున్న బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పంటల బీమా ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు విచ్చలవిడిగా ఇన్సూరెన్స్ చేస్తూ లాభాలు పొందుతున్నారన్నారు. పంటల బీమా ఇన్సూరెన్స్ కు సంబంధించి ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పత్తికి సంబంధించి గతంలో రూ. 10 వేలు మద్దతు ధర ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం రూ.7,300కు మద్దతు ధరకు పడిపోయిందన్నారు. దీనికి కూడా పంటలు బీమాలో చేర్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈనెల 4వ తేదీన అన్ని మండల తహశీల్దార్ కేంద్రాలవద్ద కరువు మండలలాలపై ధర్నాలకు పిలుపు నివ్వడమైనది. అనంతరం సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ.. ప్రకృతి వైఫల్యం, పాలకుల శాపం వలన అనంత జిల్లా రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అన్నదాత పథకం కింద 20 రూపాయల పంట సహాయం కింద ఇస్తాను అని ప్రకటించి 2025 ఏప్రిల్ కు అమలు చేస్తామని చెప్పడం జరుగుతుందన్నారు. వర్షాభావంతో రైతాంగం ఎంతో నష్టపోయిందని ప్రస్తుతం ఏ అధికారులు కూడా రైతాంగాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. అనంత జిల్లాలో అన్ని చెరువులకు నీరు అందించాలన్నారు. జిల్లాలో రైతుల పండించుకోవడానికి మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని విరమించుకోవాలన్నారు. జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ చినీజ్యూస్ యూనిట్ ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని హామీలు నెరవేర్చని పక్షంలో సీపీఐ అద్వర్యంలో పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సింగనమల కార్యదర్శి టి.నారాయణస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్పయాదవ్, సిపి జిల్లా సమితి సభ్యులు టి.రామాంజనేయులు, మధు యాదవ్, వెంకట్ రెడ్డి, చేనేత మధు, బయన్న చంద్రశేఖర్, ఓబుల్ పతి, మునుస్వామి, స్వర్ణగప్ప, మసూద్ వలి, చెన్నప్ప, వెంకట్ రాముడు,లక్ష్మిరంగయ్య, కుల్లాయి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విధులు నిర్వహణలో నిరక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవు

**- హేమావతి అమరాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు తనిఖీ**
**- డిఎం అండ్ ఎచ్ఓ మంజువాణి**



**అమరాపురం, నవంబర్ 01, మనంన్యూస్ :**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే మాత్రం శాఖపరమైన చర్యలు తప్పవని శ్రీ సత్య సాయి జిల్లా డిఎం అండ్ ఎచ్ఓ పిఎస్ మంజువాణి తనదైన శైలిలో హెచ్చరించారు. అమరాపురం మండలంలోని హేమావతి, అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆమె అకాస్మిక తినిఖిలు చేపట్టారు. మొదట ఆరోగ్య కేంద్రంలోని రక్తపరీక్ష కేంద్రాలు, ఓపి విభాగం, మందులు నిల్వఉంచే గదులు, తదితర వాటిని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి పరిసర ప్రాంతం ను ఆమె పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ఓపి రిజిస్టర్,డాక్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్ లని ఆమె తనిఖీ చేసారు.పలువురు సిబ్బంది అస్పత్రిలో అందుబాటులో లేకపోవడంతో ఆమె తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.విధులలో సిబ్బంది ఇంతా నిర్లక్ష్యం చేయడం మంచి పద్దతి కాదని, ఇలాంటివి మరొక్కసారి పునరావృతం అయితే మాత్రం క్షేమించే ప్రసక్తే ఉండదని ఆమె హెచ్చరించారు. ప్రస్తుతం వర్షకాల సమయం అయినందున సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నందున అస్పత్రిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంది వైద్య సేవలను అందించాల్సిందిగా ఆమె పలు సూచనలు, సలహాలునిచ్చారు. ఈ కార్యక్రమంలో హేమావతి డాక్టర్ జయకుమార్, అమరాపురం డాక్టర్ అంబరీష్, యుడిసి త్రిలోక్, ఎంపిఎచ్ఓ ఉమాపతి, హెడ్ నర్సులు, ఎఎన్ఎంలు ఆస్పత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సమాధుల తోట ఆహ్లాదంగా తీర్చిదిద్దండి : మేయర్ వసీం



**అనంతపురం, నవంబర్ 01, మనంన్యూస్ :**
క్రైస్తవులు ఎంతో భక్తితో జరుపుకునే మృతుల స్మరణ దినోత్సవానికి సమాధుల తోటను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతామని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని జెఎన్టియు రోడ్డులో ఉన్నటువంటి అనంతపురం నగర క్రైస్తవుల సమాధుల తోటను మేయర్‌తోపాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సమాధుల తోటలో కొత్తగా నిర్మించినటువంటి చాపెల్ ను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండవ తేదీన పెద్దలకు సంబంధించిన స్మరణ దినోత్సవం జరుపుకుంటారన్నారు. క్రైస్తవులు ఎంతో భక్తితో జరుపుకొనే మృతుల స్మరణ దినోత్సవానికి క్రైస్తవుల సమాధుల తోటను అంతా శుభ్రం చేయాలని, తాగునీరు, లైటింగ్ ఇంకా సౌకర్యాలు కల్పించాలని నగర పాలక అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, కార్పొరేటర్లు సైపుల్ల బేగ్, సంపంగి రామాంజనేయులు, కమల్భూషణ్, వైయస్సార్సీపి నాయకులు శీనా, క్రైస్తవుల సమాధుల తోట అధ్యక్షుడు సుందర్రావు, కార్యదర్శి జయరాజు, ఫాదర్ జోసెఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మడకశిర ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ నాయకులు



**పామిడి, నవంబర్ 01, మనంన్యూస్ :**
మండల పరిధిలోనీ టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలిలో సభ్యుడిగా ఎన్నికైన ఒకరైన మడకశిర ఎంఎల్ఏ ఎంఎస్ రాజును మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ లంగాల గౌస్ పిరా, వ్యవసాయ రైతు సంఘం అధ్యక్షుడు బోల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ, యువనాయకుడు వెంకటేష్, అందరు కలసి మర్యాద పూర్వకంగా పామిడి మండల తరపున ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**శింగనమల, నవంబర్ 1, మనంన్యూస్ :**
శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బస్టాండ్ ఎదురుగా చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు, శింగనమల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలు మేరకు శింగనమల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వం నమోదు కోఆర్డినేటర్ ఏం విజయ్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగు యూత్ మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ బోయ సత్తి,ఎం అది నారాయణ, జడేజా, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి కాయల రాజశేఖర్ యాదవ్, రాజబాబు, దాసరి శీన, అలీ భాష, మహిళలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకోవడం జరిగినది.

## వ్యాసరచన పోటీలలో బహుమతులు




**బెలుగుప్ప, నవంబర్ 1, మనంన్యూస్ :**
పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ వారు నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ శాఖ వారు బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి బహుమతిగా హర్షవర్ధన్ కు, రెండవ బహుమతిగా వర్ధన్ కు, మూడో బహుమతిగా లావణ్య కు రావడం జరిగింది. వీరికి బెలుగుప్ప మండల ఎస్సై శివ మరియు శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు బహుమతులను అందజేశారు.

# డి గ్రేడ్ విద్యార్థుల కొరకు 'గణిత దీప్తి ఆవిష్కరణ'

**అనంతపురం, నవంబర్ 1, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గణిత ఫోరం సభ్యులు శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యా శాఖాధికారి ఎం.ప్రసాద్ బాబుని మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సందర్భంలో రాష్ట్ర గణిత ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి డి గ్రేడ్ విద్యార్థుల కొరకు తయారు చేసిన 'గణిత దీప్తి'ను జిల్లా విద్యాశాఖాధికారి ఆవిష్కరించారు. అదే సమయంలో జిల్లాలోని గణిత ఉపాధ్యాయు లందరూ గణిత ఉత్తీర్ణత శాతన్ని పెంచడానికి తమ వంతు కృషి చేయాలని దీనికి ఏపీఎంఎఫ్ సలహాలు, సూచనలు ఉపాధ్యాయులకు చేయాలని సూచించారు. గణిత ఉపాధ్యాయులు తమ బోధనలో భాగంగా ఐఎఫ్‌పిలను ఉపయోగించుకోవా లని, జిల్లా ఇన్స్పైర్ పోటీలలో గణిత ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం వహించాలని కోరారు. జిల్లా గణిత ఫోరం పిల్లల గణితాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని కూడా జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, దీనికి తాను ఎప్పుడు సహకరిస్తానని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.వెంకటేసులు, ప్రధాన కార్యదర్శి ఎం.శివప్రసాద్, గౌరవ సలహాదారులు ఎన్.రమణారెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఈశ్వరయ్య, ప్రతాప్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, జయరాం నాయక్, కుమారస్వామి, రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన టీడీపీ నాయకులు



**గుత్తి, నవంబర్ 1, మనంన్యూస్ :** గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ 6 పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం దీపావళి రోజున ప్రారంభమైంది. ఈ పథకంలో భాగంగా గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణంలోని భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గుమ్మనూరు నారాయణ లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగిలిన సూపర్ 6 హామీలు కూడా అతి త్వరలో ఒక్కొక్కటి అమలు చేస్తారని పేర్కొన్నారు ఇప్పటికే ఎన్టీయార్ భరోసా పెన్షన్లు 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచి ఇప్పటికే గత 4నెలలుగా అందజేస్తున్నారని అదేవిధంగా చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చుకుంటూ వస్తున్నారని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిని గమనించి ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త చంద్రబాబు నాయుడు అమల చేసే పథకాలను ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**- ఎన్నికల హామీలు అమలుకు సీఎం శ్రీకారం : ఎమ్మెల్యే**

**మడకశిర, నవంబర్ 01, మనంన్యూస్ :** ప్రతి మహిళల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని అమరాపురం బస్ స్టాండ్ వైఎస్ఆర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన దీపం పథకం 2 లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపి ణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప తదితరులు కలిసి ఉచిత సిలిండర్లను వారు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మడకశిర నియోజకవర్గానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాలంటే రూ.21.30కోట్లు ప్రభుత్వం పై భారం పడుతుందన్నారు. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేర్చ డంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కూటమి



ప్రభుత్వం సంకల్పంతో ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యంచేసి అప్పుల పాలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని చెక్క దిద్ది నిరుద్యోగులకు ఉద్యోగాలు, అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణ కర్, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, పద్మశ్రీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, మండల టిడిపి కన్వీనర్లు, ప్రభుత్వ అధికారులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, క్లస్టరు యూనిట్, బూత్ ఇన్చార్జులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజేష్ బాబుకు డాక్టరేట్ పట్టా

**అనంతపురం, నవంబర్ 1, మనంన్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీని రాజేష్ బాబు అందుకున్నాడు. ప్రొఫెసర్ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో డి.రాజేష్ బాబు పరిశోధన చేయడం జరిగింది. పరిశోధన అంశం "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మల్టీ లేయర్డ్ బై డైరెక్షనల్ ఎల్ఎస్‌టీఎం నెట్వర్క్ మోడల్ ఫర్ స్టాక్ ప్రైస్ ప్రీడిక్షన్ బేస్డ్ ఆన్ టెక్నికల్ ఇండికేటర్ ఫీచర్స్ అండ్ ఇట్స్ పర్ఫార్మెన్స్ అనాలసిస్" ఈ పరిశోధనలో భాగంగా పలు అంతర్జాతీయ జాతీయ శీర్షికలు ప్రచురణ చేయబడింది. పరిశోధనకు సహకరించిన డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులకు, స్కాలర్స్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగినది.



## అమరాపురం నూతన ఆర్ఐగా విన్సెంట్ పాల్

**అమరాపురం, నవంబర్ 01, మనంన్యూస్ :** అమరాపురం మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విన్సెంట్ పాల్ శుక్రవారం తన పదవి బాధ్యతలను స్వీకరించారు. తహసీల్దార్ మారుతిప్రకాష్ ద్వారా ఆయన ఎంఆర్ఐగా బాధ్యతలను చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం డెప్యూటీ తహసీల్దార్, జూనియర్ అసిస్టెంట్, తదితర పోస్టులు ఖాళీగా ఉండడంతో మండల ప్రజలకు, రైతులకు పూర్తి స్థాయిలో రెవెన్యూ సేవలు అందడంలేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజు స్పందించి మారుమూల ప్రాంతమైన అమరాపురం మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థానాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుని మండల ప్రజలకు పూర్తి స్థాయిలో రెవిన్యూ సేవలు అందించాల్సిందిగా మండల ప్రజలు కోరారు.

## హెల్మెట్లు ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



**అమడగూరు, నవంబర్ 1, మనంన్యూస్ :** మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం నాడు మండల ఎస్ఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించి ప్రాణాపాయం నుండి కాపాడుకోవాలని వాహనాలకు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, హెల్మెట్ల వాడకంపై వాహనదారులకు శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. పలు వాహనాలకు రికార్డులు పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం తరలించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపబడుతుందని కుటుంబం, పిల్లలను దృష్టిలో పెట్టుకొని వాహనాల్లో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్ నారాయణ సిబ్బంది రత్నాకర్ పాల్గొన్నారు.

## రాప్తాడులో రాయితీ సిలిండర్లు పంపిణీ



**రాప్తాడు, నవంబర్ 1, మనంన్యూస్ :** రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీ గ్యాస్ సిలిండర్లను మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి, తహసీల్దార్ విజయ కుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి, కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గుడిబండ చేపల చెరువు బహిరంగ వేలంపాట

**- పంచాయతీ కార్యదర్శి ప్రకాష్**

**గుడిబండ, నవంబర్ 01, మనంన్యూస్ :** నేడు శనివారం గుడిబండ మండలంలో మేజర్ గ్రామ పంచా యతీ అయిన గుడిబండ చేపల చెరువు బహిరంగ వేలం పాట నిర్వహిం చనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రకాష్ తెలిపారు. తన కార్యాల యంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్స రంకు సంబంధించి స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్ అధ్యక్షతన, ఇఓఆర్డీ నాగరాజు సమక్షంలో ఉదయం చేపల చెరువు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు.వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా రూ 10వేలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం పాటలో దక్కించుకున్నవారు అదే రోజు పూర్తి మొత్తం చెల్లించాలన్నారు. ముఖ్యంగా పంచాయతికి ఏ విధమైన బకాయిలు ఉండకూడదన్నారు. ఒక వేళ పాల్గొనాలి అనుకునేవారు పంచాయతికి బకాయి ఉన్న ఇంటిపన్ను, తదితర పన్నులు చెల్లించి చేపల చేరువు బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చని కార్యదర్శి ప్రకాష్ తెలిపారు.

## గుమ్మేపల్లిలో పెన్షన్ పంపిణీ

**శింగనమల, నవంబర్ 1, మనంన్యూస్ :** శింగనమల మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ ఆదేశానుసారం సర్పంచ్ దేగల లలితమ్మ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు నవీన్ తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు శివయ్య మల్లికార్జున, ఓబుళపతి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు

### పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు

# అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం

### మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం, నవంబర్ 1, మనంన్యూస్ :** పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అధికారులు కౌన్సిలర్ల సహాయంతో ముందుకు వెళ్తామని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరుగు కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా మొట్టమొదటిసారి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి దిశలో తీసుకొని అంశంలో భాగంగా 53 అంశాలపై కౌన్సిలర్లతో చైర్మన్ లక్ష్మి ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది. కౌన్సిలర్లు అందరూ కూడా 53 అంశాలపై తమ ఆమోదమును తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, రామకృష్ణ, బ్రహ్మయ్య, తదితర కౌన్సిలర్లు పట్టణములో నెలకొన్న సమస్యలను వారు చైర్మన్‌తోపాటు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో వీధి దీపాల వీధి దీపాల సమస్య, సమాధుల సమస్య, మున్సిపల్ ఆఫీసుకు వచ్చే కరెంటు బిల్లు సమస్య, ధర్మవరం టు చిన్నూరుకు వెళ్లేందుకు బ్రిడ్జ్ ఏర్పాటు, డ్రైనేజీ సమస్య, కాలువలను సైజు పెంచే సమస్య, చెత్తను తొలగించేందుకు వచ్చే ఆటోలు సరిగా రావడం లేదని, పురపాలక సంఘానికి రావలసిన టౌన్ ప్లానింగ్ నిధులు సొంత నిధులకు వెళుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారుల యొక్క అవినీతి అధికంగా ఉందని, తదితర సమస్యలన్నీ కూడా కౌన్సిల్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్నటువంటి సమస్యల న్నింటిని కూడా సామరస్యంతో కౌన్సిలర్లు యొక్క సలహా సూచనలతో సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే కేంద్ర, రాష్ట్ర నిధులతో ధర్మావరాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కౌన్సిలర్లు, అధికారులు దేనిని తెలిపారు. తదుపరి టౌన్ ప్లానింగ్ విషయంలో అవినీతి విషయం జరుగుతున్నది వాస్తవమేనని, దీనిపై సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు గైకొంటామని వారు హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు, మున్సిపల్ కమిషనర్ తమ విధులను బాధ్యతగా సేవాభావంతో చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు పరిష్కరించకపోతే సంబంధిత అధికారులు సిబ్బంది మీద కఠిన చర్యలు తప్పక తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. తొలుత మున్సిపల్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన ఉద్యోగులను పరిచయం చేసుకున్నారు. పట్టణంలో చెత్త విషయంలో మాత్రం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ ఆపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. పట్టణ సమస్యలకు నూతన కమిషనర్ ప్రమోద్ కుమార్ కూడా సమాధానమిస్తూ, అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా తాను కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి, చైర్ పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్వో, మేనేజర్, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**బెలుగుప్ప, నవంబర్ 1, మనంన్యూస్ :** మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఉన్న ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వారు నూతన కమిటీని మొట్టమొదటి సారిగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో ఎప్పుడూ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కమిటీ ఉండేది కాదు. ఈ సంవత్సరం నూతనంగా ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కురుబ శివశంకర్( బెలుగుప్ప) మండల అధ్యక్షులుగా (వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ యజమాని) శాలివాహన హేమనాథ్ (బెలుగుప్ప), ఉపాధ్యక్షులుగా యాసాపురం లాలుస్వామి (బెలుగుప్ప), కార్యదర్శిగా రాజశేఖర్ (గుండ్లపల్లి), సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్ (గంగవరం), కోశాధికారిగా ధనంజయ (బెలుగుప్ప), కమిటీ సభ్యులుగా రాము (కాలువపల్లి), అనిల్ (జీడిపల్లి), ఎర్రి స్వామి (గుండ్లపల్లి), అరుణ్ కుమార్ (గుండ్లపల్లి), శ్రావణ్ కుమార్ (గంగవరం వారిని కమిటీగా ఎన్నుకోవడం)లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శాలివాహన హేమనాథ్ మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉండి నాణ్యత మైన ఎరువులను, మందులను అందిస్తామన్నారు.

## టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజుకు శుభాకాంక్షలు

### - రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప



**మడకశిర, నవంబర్ 01, మనంన్యూస్ :** మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజును తిరుమల తిరుపతి దేవస్థానములు పాలకమండలి సభ్యులుగా నీయమించిన శుభసందర్భంలో మడకశిర ఆర్ అండ్ బి బంగ్లాలో శుక్రవారం రాష్ట్ర కుంచిటివక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప మర్యాదపూర్వకంగా కలసి శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.అదేవిదంగా ఇంచార్జి తిప్పేస్వామి కి కూడా శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజు సేవలను గుర్తించిన సిఎం చంద్రబాబు నాయుడు కలియుగ దైవం శ్రీ వారికి సేవచేసే అవకాశం కల్పించినందుకు ఆయన ప్రత్యేక కృత్ఙతలు తెలియజేసారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపకటాక్షముతో మడకశిర ప్రాంత అభివృద్ధికి అవకాశం వచ్చిందని ఆయన తన హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఇంచార్జి శ్రీనివాస్ మూర్తి, మడకశిర, రొళ్ల పార్టీ మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

- ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు
- నేటి నుంచి మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**బుక్కపట్నం, నవంబర్ 01, మనంన్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం, యదాలంక పల్లి, మారాల, పాముదుర్తి, గూనిపల్లి, సిద్దారాం పురం, జానకాం పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యేతోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చి మాట నిలుపుకున్న ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వంలో ఉన్న మూడు వేల రూపాయల పెన్షన్ ను మరో 1000 లకు అదనంగా పెంచి రూ.4వేలు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులను కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 20 కోట్లతో అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నపటికీ టిడిపి కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. అతి త్వరలో నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నిర్వహిస్తోందని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఉచితంగా ఏడాదికి 3 సిలిండర్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు అదేవిధంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా అతి త్వరలో అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని అప్పటి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ప్రజల సంపదను వైసీపీ నేతలు పూర్తిగా దోచుకున్నారని గుర్తు చేశారు .కనీసం గ్రామాల్లో ఎలాంటి చిన్న అభివృద్ధి పనులు కూడా చేయలేదన్నారు. పంచాయతీలకు అప్పటి ప్రభుత్వ పెద్దలు చిల్లిగవ్వ పైసా మంజూరు చేయలేదని దుమ్మెత్తి పోశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా 4వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేసిందని తెలిపారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అందుకు ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. ఈ ఐదేళ్ల టీడీపీపాలనలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని చెరువులకు నీళ్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బుక్కపట్నం తహసిల్దార్ ఎంపీడీవో ఇతర ప్రభుత్వ అధికారులు మండల టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలి



**అమడగూరు, నవంబరు 1, మనంన్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం నాడు పింఛన్ల కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది ఉదయం 6 గంటల నుండే అధికారులు పింఛన్ అర్హుదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని, ప్రజల మొహాల్లో చిరునవ్వులు చిందించాలన్నదే చిరకాల స్వప్నం అన్నారు. సామాజిక పింఛన్లు రెట్టింపు చేయడంతో పేదల మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, హామీలను అమలు చేసేలా చూస్తామని చెప్పారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతినెలా ప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు 4వేలు, వికలాంగుల పింఛన్లు 6వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు 10వేలు, 15వేలు పెంచి పేదలకు అందించడానికి టిడిపి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని అవ్వ తాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అక్కా చెల్లెమ్మలకు ఇంటి పెద్ద అన్నయలా అండగా ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పల్లాలు అందాలన్నతే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కులం, మతం, ప్రాంతం,వర్గాలు,చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

**బొమ్మనహళ్, నవంబర్ 1, మనంన్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో డాక్టర్ శ్రీ లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ నాగమణి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల ర్యాలీ నిర్వహించి మొదటి దశలో వాటి లక్షణాలు ఎలా ఉంటాయి. తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించినట్టు వారు తెలిపారు. కలుషితమైన నీరు, ఆహారం తీసుకోకుండా మంచి నీటిని కాచి చల్లార్చిన నీటిని,వేడి ఆహారంను తీసుకోవాలని, ముందస్తుగా వాంతులు, విరేచనాలు ఇలా లక్షణాల కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని తెలిపారు. రాత్రి సమయంలో దోమల కుట్టకుండా దోమతెరలు వాడాలి, కనీసం వారానికి ఒకసారి అయినా ఇంట్లో పాత్రలలోని నీటిని పారబోసి పాత్రలను గంటపాటు ఆరబెట్టాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని పలు సూచనలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఆటెన్డ్ డాక్టర్ శ్రీలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు శశికళ దేవి రమాదేవి, గోవర్ధన్, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి చంద్రబాబు

## దీపం పథకం ప్రారంభోత్సవంలో ఎంపీ పార్థ సారథి




**హిందూపురం టౌన్, నవంబర్ 1, మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని ఎంపీ పార్థ సారథి అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో దీపం.02 పథకాన్ని తహశీల్దార్ వేంకటేశులు, డిప్యూటి తహశీల్దార్ సివిల్ ఆరతితో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు దీపం పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గతంలో మహిళల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం దీపం పథకాన్ని తీసుకొచ్చారని ఈరోజు సూపర్ సిక్స్ ఆమలలో భాగంగా దీపం-2 పథకాన్ని ప్రారంభించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనప్పటికీ నిలబెట్టుకోవడం కోసం మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో దీపం పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించారు అన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అన్నారు. ఆనంతరం అబాధ్ పేటలో అర్హులైన గ్యాస్ లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర నాయకులు బేవినహల్లి ఆనంద్, అంజినప్ప, ఎమ్మెల్యే పి.ఏ బాలాజీ, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టిఆర్ అభిమానులు, తెలుగు మహిళలు, అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజు టీటీడీ సభ్యులుగా ఎంపికపట్ల హర్షం

## - టీడీపీ యువనాయకుడు హరేసముద్రం హనుమంతేగౌడ్

**మడకశిర, నవంబర్ 01, మనంన్యూస్ :** మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తిరుమల తిరుపతి దేవస్తనములు పాలక మండలి సభ్యులుగా ఎంపికపట్ల తెలుగుదేశం పార్టీ యువనాయకుడు హరేసముద్రం హనుమంతే గౌడ్ తమ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాజు ఎమ్మెల్యేగా అనతి కాలంలోనే నియోజకవర్గం ప్రజల మన్ననలు అందుకుంటూ తనదైన శైలిలో ప్రజా సేవలో దూసుకు పోతున్నది గుర్తించిన సిఎం చంద్రబాబు నాయుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి సేవాచేసే భాగ్యం కల్పించినదుకు సిఎంకు ఆయన ప్రత్యేక దేన్యవాదములు తెలియజేసారు. ఏదిఏమైనను నియోజకవర్గంలో పార్టీ నాయకులమధ్య నెలకున్న చిన్న చిన్న మనస్పర్థలు, అసమ్మతిని రూపుమాపి ఇరువురిమధ్య సాయోధ్య కుదుర్చే దిశగా చర్యలు తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ శ్రేణులను ఒకే తాటిపై నడిపిస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాకను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించేందుకు



కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని హనుమంతే గౌడ్ తెలిపారు.

# మహిళ దారుణ హత్య



**ఓడి చెరువు, నవంబర్ 01, మనంన్యూస్ :** ఓడి చెరువు మండలం కొండకమర్ల గ్రామంలో గురువారం రాత్రి ఓ వివాహిత మహిళ దారుణ హత్యకు గురైంది. నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి, ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గొర్ల అల్లా బకాష్ కుమార్తె మెహతాజ్ (32) ఓ వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురైంది. మెహతాజ్‌కు గత 14 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన షేక్ బాబ్జాన్ కు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. గురువారం రాత్రి మెహతాజ్ తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. అర్ధరాత్రిలో ఇంటిపై శబ్దం రావడంతో తల్లిదండ్రులు ఇంటిలో నుంచి బయటకు వచ్చారు. అదే గ్రామానికి చెందిన ఇర్ఫాన్ భాష అనే వ్యక్తి మెట్ల పైనుంచి మహితాజ్‌ను కిందకు ఎత్తుకొచ్చి ఇంటి ముందు పడవేసి పారిపోయాడు. ఇది గమనించిన మెహతాజ్ తల్లిదండ్రులు అపస్మారక స్థితిలో ఉన్న కుమార్తెను గుర్తించి కంగారుతో పరిశీలించారు. మెహతాజ్ అప్పటికే మృతి చెందినట్లు గుర్తుంచి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన షేక్ ఇర్ఫాన్ భాష అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. మరో వ్యక్తి తో చనువుగా ఉంటుందని అనుమానంతో హత్య చేసినట్లు అనుమానాలు ఉన్నాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని పోలీసులు తెలియజేశారు.

# పింఛన్ పంపిణీని పరిశీలించిన ఎంపీడీఓ



**గార్లదిన్నె, నవంబర్ 1, మనంన్యూస్ :** మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో యోగానంద రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పింఛన్ పంపిణీని గ్రామ సచివాలయ అధికారులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. పింఛన్ పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉదయం 7:25 వరకు 38.53శాతం పింఛన్ పంపిణీ పూర్తయినట్లు తెలిపారు.

# విరిసిన బ్రహ్మ కమలాలు..



**బెలుగుప్ప, నవంబర్ 1, మనంన్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఇంట్లో శుక్రవారం నాలుగు బ్రహ్మ కమలాలు వికసించాయి. గత మూడు సంవత్సరాల క్రితం నాటిన మొక్క పెద్దదై రెండు సంవత్సరాలుగా బ్రహ్మ కమలాలను పూస్తుంది. మూడు నెలల క్రితం కూడా 12 బ్రహ్మ కమలాలు పూసాయి.కార్తీక అమావాస్య, దీపావళి పర్వదినం సందర్భంగా నాలుగు బ్రహ్మ కమలాల వికసించడంతో మారెన్న, నాగమణి దంపతులు బ్రహ్మ కమలం మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా సింహగిరి నాలుగు చక్రాల వాహనాల ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం

## - రక్తదానం శిబిరం ఏర్పాటు

## - వార్షికోత్సవ పూజలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర, నవంబర్ 01, మనంన్యూస్ :** మడకశిర పట్టణంలోని సింహగిరి నాలుగు చక్రాల వాహనాల ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. రక్తదానశిబిరం కూడా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పాల్గొని పూజలు జరిపించారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రభుత్వ వాహనంలో రక్త దాతలకు పండ్లు, జ్యూస్ అందించి దాతలను అభినందించారు. తమ ఆహ్వానం మన్నించి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింహగిరి నాలుగు చక్రాల వాహనాల యజమానులు, డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఓనర్లు, డ్రైవర్లు మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్, టిడిపి నాయకులు మాజీ పోలీస్ అధికారి గణపతి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ పునః ప్రారంభం



నిరుద్యోగ ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకోండి

మీడియాకు వెల్లడించిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం నవంబర్ 1 మనం న్యూస్ :** నియోజకవర్గంలోని డీఎస్సీ పరీక్షా వ్రాసే నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను పునః ప్రారంభిస్తున్నట్టు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన రాయదుర్గం నియోజకవర్గం లో అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు గతంలో ఒక వరంగా ప్రారంభం చేసిన డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ కార్యక్రమాన్ని టెట్ పరీక్ష కారణంగా నెలరోజుల పాటు వాయిదా వేసిన విషయాన్ని గుర్తు చేశారు. మరల డీఎస్సీ కొరకు మరో నెల రోజులపాటు పునః ప్రారంభిస్తున్నామన్నారు.కావున ఈ నెల అనగా 3 నవంబర్ 2024 తేదీ ఆదివారం నుండి ఉచిత కోచింగ్ ప్రారంభిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎక్కువ శాతం హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నామన్నారు. ఈ నెల రోజులపాటు ఏడు మంది శిక్షకులు శిక్షణ కార్యక్రమంలో ఉంటారన్నారు. గతంలో ఉచిత కోచింగ్ పొందిన అభ్యర్థులు జరిగిన పరీక్షల్లో 20 నుండి 25% ఎక్కువ మార్కులు పొందినట్లు మాకు ఉన్న ప్రాథమిక సమాచారం. ఎందుకంటే విడుదల కావడం పట్ల తెలుస్తుందన్నారు. శనివారం నాటికి పూర్తి ఫలితాలు లభిస్తుంది. ఆదివారం నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ తరగతులు ఉదయం 9:30 నుండి 4:30 వరకు రాయదుర్గం పట్టణ సమీపాన 74 ఉడేగలం గ్రామం టెక్స్టైల్స్ పార్క్ నందు గతంలో ప్రారంభించిన సెంటర్లోనే ప్రారంభం కొనసాగుతుంది. కావున రాయదుర్గం నియోజకవర్గం లోని అర్హులైన అభ్యర్థులు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా వారిని దృష్టిలో ఉంచుకొని నేడు ఈ కార్యక్రమాన్ని పునః ప్రారంభిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తాం

ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం

లబ్ధిదారుల్లో ఆనందమే మా ప్రభుత్వ పనితీరుకి కొలమాణం

పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 1 మనంన్యూస్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ వెంకటాపురం, కుంటిమద్ది పంచాయతీ, శ్రీహరిపురం గ్రామాల్లో ఆమె ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందించారు. అలాగే లబ్ధిదారులను అడిగి ఒకటవ తేది పింఛన్ అందిస్తారా.. ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరాతీశారు. లబ్ధిదారుల్లో పింఛన్ల పంపిణీ పై హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పనితీరు ఏంటి అని ప్రశ్నించే వారికి పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల్లో కనిపించే ఆనందమే చెబుతుందన్నారు. పింఛన్ల పెంపుపై ఎక్కడ చూసిన హర్షం వ్యక్తమవుతోందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగింపు, పింఛన్ల తొలగింపు వంటివి చేశారని.. తిరిగి వాటిని పునరుద్ధరిస్తామన్నారు. అర్హత ఉంటే చాలు..పార్టీలు చూడమని సునీత స్పష్టం చేశారు.

## 7 నెలల చిన్నారికి నోబుల్ వరల్డ్ రికార్డ్

మొదటి పేజీ తరువాయి

రామగిరి మండలం, కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన 7 నెలల చిన్నారి హాన్వికా మూడు వందల రకాల ఫోటోలను అలవోకగా గుర్తిస్తోంది. ఏద్కైనా పేరు చెబితే.. వెంటనే దాని ఆకారంలో ఉన్న కార్డును చిన్నారి గుర్తిస్తుంది. దీనిని హన్విక కుటుంబ సభ్యులు వీడియో చిత్రీకరించి తమిళనాడు రాష్ట్రంలోని కొయంబత్తూరుకు చెందిన నోబుల్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపారు. వారు సైతం చిన్నారి ప్రతిభను చూసి ఆశ్చర్యపోయి నోబుల్ వరల్డ్ రికార్డ్ జాబితాలో చేర్చారు. చిన్నారికి మెడల్ తోపాటు సర్టిఫికెట్ పంపారు. దీంతో హాన్వికా తల్లిదండ్రులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. రామగిరి మండల కేంద్రంలో జరుగుతున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో హాన్వికా తల్లిదండ్రులు కలవగా.. చిన్నారి ప్రతిభను తెలుసుకుని ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత చిన్న వయసులోనే ఇంత మేధస్సు కనబరుస్తున్న ఆ చిన్నారిని, అలాగే తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్ లో ఈ చిన్నారి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎత్తు తగ్గితే ప్రయోజనం ఏంటి..?

- ప్రాజెక్ట్ 45.72 మీటర్లు ఉంటేనే 195 టీఎంసీల నిల్వ
- 41.15 మీటర్లకు తగ్గిస్తే 115 టీఎంసీలకే పరిమితం
- పోలవరం విషయంలో మరోసారి చంద్రబాబు మోసం
- కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నా అభ్యంతరం చెప్పరా?
- ఎత్తు తగ్గించేది లేదని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్



**అనంతపురం, నవంబర్ 01: మనం న్యూస్ బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పోలవరం విషయంలో మరోసారి చంద్రబాబు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు ఉంటే సుమారు 195 టీఎంసీలు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రాజెక్ట్ ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేయడం వల్ల గరిష్టంగా 115 టీఎంసీలు మాత్రమే నిల్వ అవుతుందన్నారు. ఇదే జరిగితే పోలవరం వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నా ఏపీ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడలేదన్నారు. రాయలసీమకు కృష్ణా జలాల కోసం గతంలో అనేక ఉద్యమాలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల నేరుగా రాయలసీమకు లబ్ధి కలగకపోయినా పరోక్షంగా ప్రయోజనం ఉంటుందన్నారు. శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు నాగార్జున సాగర్‌కు వెళ్తున్నాయని, పోలవరం పూర్తయితే ఆ నీటిని రాయలసీమకు ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌ను విభజన చట్టంలో పెట్టారని, కేంద్రమే పూర్తి చేస్తామని చెప్పినా 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తీసుకున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను చంద్రబాబు ఏటీఎంలా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో గత ప్రభుత్వంపై అనేక విమర్శలు చేశారని, కానీ నేడు ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నా ఎందుకు అభ్యంతరం తెలపలేదని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీ భాగస్వామ్య పార్టీ అని, అదేవిధంగా కేంద్రంలోనూ భాగస్వామిగా ఉందన్నారు. తక్షణం పోలవరం ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లతోనే నిర్మిస్తామని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి కూటమి పార్టీలు, ప్రజాప్రతినిధులు రాష్ట్రానికి ద్రోహం చేసిన వారవుతారని అన్నారు.

## విస్తృతంగా మొక్కలు నాటాలి.. పచ్చదనం వెల్లివిరియాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**ఉరవకొండ, నవంబర్ 01 : మనం న్యూస్ :** జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటాలని, పచ్చదనం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్వామా ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా అంతా పచ్చదనం తీసుకురావాలని, నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. జిల్లాలో మొక్కల పెంపకంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లు క్షేత్రస్థాయిలో ఎవరు బాగా పనిచేశారో వారిని కలెక్టరేట్ కు రప్పించి ఘనంగా సన్మానించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో గత జూలై నెలలో వేసిన ప్లాంటేషన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారా, ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తున్నారు, కళాశాలలో ఏఏ సబ్జెక్టులు బోధిస్తున్నారు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎక్కడి నుంచి విద్యార్థులు కళాశాలకు వస్తారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, గుంతకల్లు ఆర్డీఓ ఎబివివిఎస్బి శ్రీనివాస్, డ్వామా ఎపిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ బాషా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మస్తానప్ప, ఎంపిడిఓ రవి, లెక్చరర్లు, విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఈచర్ వాహనం..

ముగ్గురికి తీవ్ర గాయాలు...

క్షతగాత్రులను పోలీసు వాహనంలోనే ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ సి. బాబు..







**గోరంట్ల,నవంబర్ 01మనం న్యూస్ :** బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారిలోని గోరంట్ల మండలంలోని పాలసముద్రం క్రాస్ సమీపంలో గల దేవుల చెరువు క్రాస్ వద్ద ఈచర్ వాహనం ఢీకొనడంతో ముగ్గురు పరిస్థితి విషమంగా మారిన సంఘటన చోటుచేసుకుంది,పావగడకు చెందిన మధు హరీష్ మరియు పెనుకొండ మండలం మరవ పల్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ లుగోరంట్ల మండలంలోని దేవుల చెరువులో శుక్రవారం జరిగిన జాతర లో పాల్గొని తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఒకసారిగా వేగంగా వచ్చిన ఈచర్ వాహనం ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు, సమాచారం అందుకున్న ఎస్ ఐ బాబు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తన పోలీస్ వాహనంలోనే తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తనకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



**తనకళ్లు, నవంబర్01(మనంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ,సిపిఎం ప్రజాసంఘాలతో కలిసి తనకల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని శుక్రవారం ధర్నా నిర్వహించడం జరిగింది. తనకల్లు మండలంలో 4000 పైచిలుకు పట్టాదారు పాస్ బుక్ లో ఉన్నవి, రైతులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈ సంవత్సరంలో వేరుశెనగ వేసినటువంటి రైతులకు వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. అంతేకాకుండా గత ఏడు సంవత్సరాల నుండి పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో తనకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకుండా అధికారులు చేసిన తప్పిదానికి రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి ప్రభుత్వము కరెంటు చార్జీలు పెంచమని మేనిఫెస్టోలో పెట్టి మోసపూరితమైన హామీలు ఇచ్చి. ఈరోజు కరెంటు చార్జీలు పెంచడం చాలా దుర్మార్గమైన చర్యగా అభివర్ణిస్తున్నాము. సూపర్ సిక్స్ అని ఆరు హామీలు ఇచ్చి ఈరోజు రైతులకు కార్మికులకు కర్షకులకు పేద ప్రజలకు శఠగోపం పెడుతున్నారు, అంతేకాకుండా మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని. రైతు రుణాలు రద్దు చేయాలని. ఉపాధా హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని. రైతులకు ఫ్రీగా ఇత్తనాలు ఇవ్వాలని. డిమాండ్ చేస్తున్నాము. అంతేకాకుండా తప్పుడు రిపోర్టు ఇచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ ను స్థానిక తహసీల్దారును మరియు వీఆర్వోల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేశు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిల్ నెంబర్ ఓ వేమన్న, సిపిఎం మండల కన్వీనర్ శివన్న, రైతు సంఘం నాయకులు రమణ వివి, రమణ, ఎమ్మార్పీఎస్ శంకర, తదితరులు పాల్గొన్నారు.




# మౌనమేల.. పుణ్యావతీ !

## ప్రజా ప్రతినిధుల ఆదేశాలు బేఖాతర్..

**పాతకాలపు పరుల భూమిని ఇతరులపై ఆన్‌లైన్ చేసినట్టు ఒప్పుకుంటావా ? అది కూడా స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌కు తెలియకుండా నీవు చేసింది వాస్తవం కదా ? కళ్ల ముందరే వంకలు, వాగులు కబ్జా అవుతున్నా.. ప్రజా ప్రతినిధులు వాటిని కాపాడాలని మందలిస్తున్నా.. మౌనమేల పుణ్యవతి. ఇది నీకు తగునా.. ఇవేనా రెవెన్యూలో నీవు చేస్తున్న పుణ్యాలు.. అంటూ అదే నియోజకవర్గంలోని పలువురు దళిత సంఘాల నేతలు, అధికార పార్టీకి చెందిన పలువురు కూటమి నేతలు బాహాటంగానే బుక్కరాయసముద్రం తహసిల్దార్ పుణ్యవతిని ప్రశ్నిస్తున్నారు మౌనమేల పుణ్యవతి అంటూ..**

*బుక్కరాయసముద్రం, నవంబర్ 1 మనంన్యూస్ :*

- సర్వేనెంబర్ 93లోని ఆ భూమి వీఆర్వోకు తెలియకుండా
- ఆన్‌లైన్ ఏంటి ? అనంగు కోటరీతో 'భూంభూం' మాయలు
- బీకేఎస్ రెవెన్యూ అధికారిణి తీరుపై సర్వత్రా విమర్శలు

### ప్రజా ప్రతినిధుల ఆదేశాలు భేఖాతర్

అనంతపురం నగర కేంద్రం నుండి అటుగా తాడిపత్రి వైపుకు వెళుతున్న టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కంట వంక కబ్జా అవుతున్న దృశ్యం పడింది. అది కూడా సాక్షాత్ బుక్కరాయసముద్రం తహసిల్దార్ కార్యాలయానికి అనుకునే ఉన్న వంకను కొందరు ఆక్రమించుకున్న దృశ్యాన్ని ఆయన చూసి చల్లించారు. ఇదే విషయంపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ పుణ్యవతికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అయితే అప్పటికప్పుడు ఆమె అంతా విన్నట్లుగానే నటించి, కాసింత తొలగించినట్లు.. ఆక్రమణలు లేవన్నట్లుగా రెండు, మూడు చిత్రాలు తీసి ఆ ప్రజా ప్రతినిధికి పెట్టింది. అయితే ఇదే విషయంపై.. ఆ ప్రజా ప్రతినిధి అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా అభిమాన ప్రజాప్రతినిధిని 'మోసం చేస్తావా' అంటూ.. తహసిల్దార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సర్వే నంబర్ 93లో వీఆర్వోకు తెలియకుండా ఆన్‌లైన్ ఏంటి ?

బుక్కరాయసముద్రం సిద్ధారాంపురం సర్వేనెంబర్ 93లో ఖాతా నెంబర్ 1473 లోని సాగు భూమిని అది కూడా పూర్వ కాలపు పట్టాను ఓబుల్ రెడ్డి పేరు మీద ఉన్న వన్-బీని ఆయనకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సెప్టెంబర్ 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఉన్న ఆయన పేరును, అది కూడా వీఆర్వోకు తెలియకుండా పి.కొండన్న సన్నాఫ్ పుల్లారెడ్డి పేరు మీదకు మీరు ఆన్‌లైన్ చేసింది నిజం కాదా.. ఏమమ్మా పుణ్యవతి ఈ విషయంపై మౌనమేలా.. తప్పు చేసినట్లు నీ మౌనంతో అంగీకరిస్తున్నావా ? నీ ప్రవర్తన అధికార పార్టీకి చెందిన కూటమి ముఖ్య నేతలకు తలనొప్పిగా మారింది వాస్తవం కాదా ? కార్యాలయంలోని నీ అనంగు కోటరీతో భూమి పెత్తందారులకు నీవు చేస్తున్న పుణ్యాలు ఏంటో 'మనం' మరోసారి కథనం రూపంలో వివరిస్తుందని సగర్వంగా తెలియజేస్తున్నాం.

### ఆందోళనలు చేసైనా కబ్జా అయిన ఆ భూములు కాపాడుకుంటాం :

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని వంక, వాగు భూములు, స్మశాన వాటికలు, ప్రభుత్వ భూములు చాలా వరకు అన్యాక్రతమయ్యాయని, వాటన్నింటినీ ఇదివరకే పలుమార్లు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇటీవల తమనేత జేసీ ప్రభాకర్ రెడ్డి అటుగా వెళుతూ.. తహసిల్దార్ కార్యాలయానికి అను కుని ఉన్న వంకను కాపాడా లని సూచించినప్పటికీ, ఆయన ఆదేశాలను తహసిల్దార్ బేఖాతర్ చేసిందని జై భీమ్ సేన సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు వరికూటి కాటమయ్య గుర్తు చేశారు. ఇదేకాక ఎన్నో పాతకాలపు పూర్వపు భూములను సైతం ఆమె ఆనంద్ శిష్యుల ద్వారా నిజమైన భూ యాజమానులకు తెలియకుండా ఇతరుల పేర్ల మీద ఆన్‌లైన్ కూడా చేస్తుందని తెలిసిందన్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో భాగంగా జైభీమ్ సేన ఆధ్వర్యంలో భారీ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడతామని వరికూటి కాటమయ్యతోపాటు నల్లప్ప, బండారు రాజు, ప్రకాష్‌లు అంటున్నారు.


కాటమయ్య

# కట్టెల పొయ్యిన్న ఇంటికి గ్యాస్ సిలిండర్ తెచ్చింది చంద్రబాబే

- ఉచిత గ్యాస్ సిలిండర్లతో ఆర్థిక భారం తగ్గించారు
- ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ధర్మవరం, రామగిరిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న సునీత
- తొలగించిన రేషన్ కార్డులు, పింఛన్లు పునరుద్ధరించాలని కోరిన సునీత
- సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యకుమార్




**రామగిరి, నవంబర్ 1 మనంన్యూస్ :** ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్న ఇబ్బందులు గమనించి.. పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం ధర్మవరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే రామగిరి మండల కేంద్రంలో కూడా ఈ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు. ఇంటింటికి వెళ్లి గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒకప్పుడు కట్టెల పొయ్యి పొగతో మహిళలు పడుతున్న కష్టాలు చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్ అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే మహిళలకు గ్యాస్ సిలిండర్ల ద్వారా ఆర్థిక భారం పడుతోం దన్న కారణంతో.. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తా మని ప్రకటించారని.. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 2,684 కోట్లు ఖర్చవుతోం దన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 876 రూపాయలు ఉండ గా.. ఇందులో కేంద్రం 25 రూపాయలు ఇస్తోందని.. 851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లో మీ అకౌంట్లోకి నేరుగా జమ అవుతుందని వివరించారు. అయితే గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగించడం వలన.. ఎంతో మంది టీడీపీ, బీజేపీ, జనసేన సానుభూతి పరులకు పథకాలు అందకుండా పోయాయన్నారు. నేటికీ వారికి రేషన్ కార్డులు లేక ఈ ప్రభుత్వంలో కూడా అన్యాయం జరుగుతోం దన్నారు. పెంచిన పింఛన్లు అందడం లేదని.. అలాగే ప్రస్తుతం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు కూడా అందే అవకాశం లేకుండా పోయిందన్నారు.

అందుకే రేషన్ కార్డులు మళ్లీ పునరుద్ధరించాలని మంత్రి సత్యకుమార్ కు పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని కచ్చితంగా సరి చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# బాలసదన్‌లో టపాకాయల వితరణ




**అనంతపురం, నవంబర్ 1 మనంన్యూస్ :** ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాల సదన్‌లో ఉన్న విద్యార్థులకు దీపా వళిని పురస్కరించుకుని టపాకాయలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, జాతీయ యువజన అవార్డు గ్రహీత, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి బిసాతి భరత్, సెంట్రల్ యూనివర్సిటీ ఫాకల్టీ డాక్టర్ ప్రణతి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇలాంటి ప్రతేక రోజులలో బాలసదన్‌లో విద్యార్థులతో గడుపుకోవాలని పేర్కొన్నారు. ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఉంటున్న విద్యార్థులకు టపాకాయలు అందివ్వడం చాలా అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. అలాగే దీపావళి అంటే నెగిటివ్ ఆలోచనలను వదిలేసి పాజిటివ్ ఆలోచనలతో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం విద్యార్థి నవనీ, నెహ్రూ యువ కేంద్రం జాతీయ యువ కార్యకర్త నందిత, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యనిర్వాహక కార్యదర్శులు ఈరమ్మ, చాందినీ, రూబీఖాన్ పాల్గొన్నారు.

# పెత్తందారుడు, దౌర్జన్యదారుల పై చర్యలు తీసుకోవాలి

## సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు




**డి.హీరెహాల్ నవంబర్ 1 మనం న్యూస్**

పెత్తందారుడు, దౌర్జన్యపరలు అయినా గంధాల తార్నాథ్ రెడ్డి, వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు జి. ఓబులు డిమాండ్ చేసారు.డి. హీరెహాల్ మండలం, గోడిసెలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 241 D/2 లో కబ్జాకు గురైన రైతు బండి అశోక్ కు సంబంధించిన భూమిని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ ఓబులు శుక్రవారం ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జి ఓబులు మాట్లాడుతూ, బండి అశోక్ సర్వహక్కులు కలిగిన భూమిని దౌర్జన్యంగా గంధాల తార్నాథరెడ్డి మరియు అతని అనుచరుడు బండి భీమిరెడ్డిలు కలిసి ఆక్రమించుకొని తనకున్నటువంటి పది ఎకరాల పొలానికి నీటిని సరఫరా చేసుకోవడం కోసం అశోకు సంబంధించిన 80భూమిలో నీటికుంట ను అక్రమంగా దౌర్జన్యంగా త్రవ్వడం జరిగిందన్నారు.ఈ దౌర్జన్యాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఇదివరకే రైతు అశోక్ తన పొలానికి సంబంధించి సర్వే చేయాలంటూ గత రెండు సంవత్సరాల క్రితం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విన్నవించుకున్నారని, ఈ విషయం ంపై సర్వే అధికారులు దాదాపు ఐదారు సార్లు సర్వే చేయడా నికి వచ్చి పెత్తందారుల యొక్క దౌర్జన్యానికి భయపడి వెనకకు వెళ్లడం జరిగింది,దీంతో రైతు బండి అశోక్ జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారని, కలెక్టర్ చొరవతో సర్వే అధికారులు స్పందించి తన పొలానికి సంబంధిం చిన సర్వే చేయడం జరిగిందని, ఈ సర్వేలో పెత్తందారుడు దౌర్జన్యం ారులు అయినటువంటి తార్నాథరెడ్డి భీమిరెడ్డిలు ఆక్రమించుకున్న భూమి బండి అశోకు చెందినదని తేల్చి చెప్పరన్నారు.ఆ తర్వాత కూడా సంవత్సరకాలం తర్వాత కూడా బండి అశోకు సంబంధించిన భూమిని తన కు అప్పజెప్పకుండా అధికారులు తాస్తారం చేస్తుండడం ఏమిటని ప్రశ్నించారు. ఎందుకంటే అక్రమంగా ఆక్రమిం చుకున్నటువంటి భూమి గంధం తారక తారక్నా థరెడ్డి స్వాధీనం స్వాధీనం చేసుకోవడానికి తిరిగి తన ప్రయత్నాలు పోలీసుల ద్వారా రెవెన్యూ అధికారుల ద్వారా చేస్తూ ఉన్నాడు. అందులో భాగంగానే నిన్నటి రోజు రాత్రి బండి ఎవరైతే బాధితుడు ఉన్నాడో బండి అశోకుని స్టేషన్కు రమ్మని ఎస్సై కూడా నువ్వు తొందరలో పరిష్కా రం చేసుకోవాలని ఎస్ఐ చెప్పారని తెలిసింది, ఇది సరైనది పద్ధతి కాదు, బండి అశోక్ కు రక్షణ కల్పించాల్సినటువంటి ఎస్ఐ గంధం తార్నాథరె డ్డికి మద్దతుగా బండి భీమిరెడ్డికి మద్దతుగా ఈరోజు పోలీసుల అరకంగా వ్యవహరించడం స బాబు కాదన్నారు.బండి అశోక్ కు తన భూమి తన స్వాధీనం చేయడానికి వారు రక్షణ కల్పించాలి బండి అశోక్ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని రెండు సంవత్సరాలుగా దాన్ని స్వాధీనం చేసుకొని దాదాపు వేల ట్రాక్టర్ల మట్టినం త కూడా తన పొలానికి తోలు కొని ఈరోజు నీటికుంటా కూడా పూడ్చాల్సిన బాధ్యత గంధం తార్నాథరెడ్డి ది మరియు ఆయన అనుచరుడైనటు వంటి బండి భీమిరెడ్డి వారు తక్షణ గుంతను పూడ్చాలి ఇప్పుడు అశోక గుంతను పూడ్చుకోవడానికి మరొక ఎగరాన్ని ఆ భూమిని పూడ్చుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది అందుకనే తక్షణం గంధం తార్నాథరెడ్డి ఆయన పెత్తందారుడైనటువంటి ఆయన అనుచరుడు బండి భీమిరెడ్డిని భీమిరెడ్డి మీద అధికారులు తక్షణం చర్య తీసుకోవాలి ఆ గుంత బండి అశోక్ భూమిలో తవ్వినటువంటి ఒక ఎకరా పొలంలో తవ్వినటువంటి ఆ భూమిని పూడ్చి బండి అశోక్ కు రక్షణ కల్పించాలని చెప్పేసి సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పెత్తందా రులు అయినటువంటి గంధం తార్నాథరెడ్డి మరియు ఆయన అనుచరుడైనటువంటి బండి భీమిరెడ్డిని మీద చర్య తీసుకోవాలని చెప్పేసి కూడా డిమాండ్ చేస్తున్నామ్మని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున, డి రెహల్ మండల కార్యదర్శి ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, రాయదుర్గం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు మరియు నాయకులు రుద్రముని, డి అశోక్, రామలింగ, శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి విగ్రహ ప్రతిస్టాపనలో ఎంపిపి ఈరన్న సర్పంచ్ నాగవేణి హితేంద్రలు

**అమరాపురం, నవంబర్ 01,మనంన్యూస్:** అమరాపురం మండలం, వలస పంచాయతీ, విరుపసముద్రం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎంపిపి వాల్మీకి ఈరన్న, స్థానిక సర్పంచ్ నాగమణి హితేంద్రలు పాల్గొన్నారు. వారు వాల్మీకి విగ్రహం నకు పూలమాలలువేసి పూజలు చేసారు. తమ ఆహ్వానం మన్నించి వాల్మీకి విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి, సర్పంచ్, తదితరులకు శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్వేత నగేష్,ఉప సర్పంచ్ నవీన్, సినియర్ నాయకులు, ఈరన్న,నాగేంద్రప్ప, అంబరిష్ బాబు,రంగస్వామి,మను, రమేష్, నరసింహమూర్తి తదితరులు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## ఉష శ్రీ చరణ్ నాయకత్వం మాకొద్దు...

### మాలగుండ్ల శంకరన్న నాయకత్వమే మాకు కావాలి...

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన గోరంట్ల వైసిపి నాయకులు..





**గోరంట్ల, నవంబర్ 01 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన ఉషశ్రీ చరణ్ నాయకత్వం మాకొద్దు.. శంకరన్న నాయకత్వమే మాకు కావాలని గోరంట్ల మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పులివెందుల పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసినట్లు వారు తెలిపారు,అలాగేవారు మీడియాతో మాట్లాడుతూ.... ఉష శ్రీ చరణ్ పార్టీ కష్ట కాలంలో కష్టపడిన నాయకులను దూరంగా పెట్టి కొంతమందికే ప్రాధాన్యతీస్తోందని, అందుకే మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ నాయకత్వంలోని తాము పనిచేస్తామని అధినేత దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు, వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలసిన వారిలో జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాలసముద్రం సింగిల్ విండో ప్రెసిడెంట్ పాటూరి శంకర్ రెడ్డి, గోరంట్ల పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్,వానవోలు ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు,సర్పంచ్ పాలసముద్రం చిన్న గంగప్ప, నర్సిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి,వరుణ్ కుమార్ నాయక్,సమర సింహా రెడ్డి తదితరులు కలిశారు.



## విజయవాడలో జరిగే వాలంటీర్ల ఆవేదన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ప్రభుత్వం 2లక్షల 60 వేల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి : కరపత్రాలను విడుదల చేసిన ఏఐవైఎఫ్ నాయకులు

**రాయదుర్గం నవంబర్ 1 మనం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన విజయవాడలో జరిగే వాలంటీర్ల ఆవేదన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయదుర్గం మండల తహసిల్దార్ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేస్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్ సేవలు కొనసాగాయని గుర్తు చేశారు. మరి దాదాపు 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ, మరి వారికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనం 10 వేలు రూపాయలు చెల్లిస్తామని ఇచ్చిన మాటను బాబు, అలాగే వారిని కొనసాగిస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడుస్తున్న నేటికీ వాలంటీర్ల సమస్య పరిష్కారం చర్చిన దాఖలాలు లేవు, ఇప్పటికే ఏడుసార్లు మంత్రివర్గ సమావేశాలు నిర్వహించి 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు భవిష్యత్తుపై ఒక్క మాట ప్రస్తావించక పోవడంపై, వారి వైఖరి వల్ల వాలంటీర్స్ కు ఆందోళన నెలకొంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే వాలంటీర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలి, పదివేల రూపాయలు వేతనం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బకాయి పడ్డ నాలుగు నెలల గౌరవ వేతనాన్ని తక్షణం చెల్లించాలి, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లు తిరిగి విధుల్లోకి కొనసాగించాలి, వారి ఉద్యోగ భద్రత.. మా బాధ్యత అంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరి వాలంటీర్ల ఆవేదనను ప్రభుత్వానికి నవంబర్ 9న విజయవాడలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తెలియజేయాలని ఉద్దేశంతో నేడు కరపత్రాలను విడుదల చేసామన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల వాలంటీర్లు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నవీన్, తేజ, విజయ్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి..

### కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి పెన్షన్ల పంపిణీ నే నిదర్శనం...

### ప్రతి గడపకు సూపర్ సిక్స్ పథకాలు అమలు

### పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో హిందూపురం పార్లమెంట్ ఎంపీ బీకే పార్థసారథి

**గోరంట్ల, నవంబర్ 01 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పంపిణీ నే చిత్తశుద్ధికి నిదర్శనమని హిందూపురం పార్లమెంట్ సభ్యుల బీకే పార్థసారథి పేర్కొన్నారు,పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం లోని మలసముద్రం గ్రామ పంచాయతీ, జక్కసముద్రం, బుదిలివాండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి పాల్గొన్నారు, అలాగే వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ తో పాటు సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి,ప్రతి గడపకు అందించడంజరుగుతుందన్నారు,ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం లో ఆదర్శ వంతంగా అభివృద్ధి జరుగుతోందన్నారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, టిడిపి పార్ల మెంటు కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహప్ప,మాజీ ఎంపీపీ నిమ్మల యువశేఖర్, నీలకంఠ రెడ్డి,వెంకట రంగా రెడ్డి ,నరేంద్ర రాయల్, చిన్న రాయల్,మైనార్టీ నాయకులు ఉమర్ ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, కార్తీక్ యాదవ్,నరేష్, ఈశ్వరయ్య, కమలాకర్ రెడ్డి, కుమార్, రంగయ్య, రాము, నాగవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, అది రంగప్ప, ఆది నారాయణ, శీనా, ప్రశాంత్, సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే ఎంపీ బీకే పార్థసారథి కి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు,

## ఘనంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు

**అమరాపురం, నవంబర్ 01,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఓంశాంతి ప్రార్థన మందిరంలో శుక్రవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరమాత్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి, డిపారాధనలతో దీపావళి పండుగ జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ అమరాపురం కేంద్రం అధ్యాపకులు కుమారి పుష్పలత సిస్టర్ మాట్లాడుతూ దీపావళి విశిష్టత గురించి స్పష్టంగా వివరించారు.దీపం జ్యోతి పరబ్రహ్మ స్వరూపమని రోజు దీపారాధన చేస్తే కష్టాలు తొలగి అన్నివిధాలుగా మంచి జరుగుతుందని హితబోధనలు చేసారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్, బ్రహ్మకుమారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన

## ఐదుగురి ప్రాణాలు కాపాడిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి....





**రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను కాపాడి మానవత్వం చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి .**

**ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక చొరవ తో అంబులెన్స్ రప్పించి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరలింపు**

**ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దగ్గర ఉండి వైద్య సేవలు అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి...**

**గాయపడిన కుటుంబాలకు సమాచారమిచ్చి రప్పించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె....బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే మాజీమంత్రి....**

**పుట్టపర్తి నవంబర్ 01మనం న్యూస్...**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చూసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిల ప్రత్యేక చొరవతో ఐదుగురు ప్రాణాలు కాపాడారు. కొత్త చెరువు నుచి పుట్టపర్తి కి వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నడిరోడ్డుపై తీవ్ర గాయాలతో పడి ఉన్న ఐదు మంది యువకులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దగ్గరుండి రక్షించారు. శుక్రవారం పుట్టపర్తిలో దీపం పథకం 2 సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ముగించుకొని పుట్టపర్తి నుంచి అనంతపురం వైపు పోతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు గమనించి తమ కాన్వాయ్ ని ఆపి తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్న ఐదు మంది యువకులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించి పోలీస్ యంత్రాంగానికి వైద్యాధికారులకు ఫోన్ ద్వారా జరిగిన ప్రమాద ఘటనను వారిది తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రత్యేక చదువుతో ప్రైవేట్ అంబులెన్సులు హుటాహుటిన ప్రమాద స్థలానికి రప్పించి గాయపడిన 5 మంది యువకులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచన మేరకు అక్కడికి హుటాహుటిన విచ్చేసిన పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ,పోలీస్ అధికారుల సహాయంతో గాయపడిన వారిని వారు స్వయంగా దగ్గరుండి పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందే విధంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వయంగా దగర ఉండి సూపర్ హాస్పిటల్ వైద్య అధికారులకు సిబ్బందికి తగు ఆదేశాలు ఇచ్చారు. గాయపడిన వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సిబ్బంది ద్వారా సమాచారం అందించి ఆసుపత్రికి రప్పించి బాధితు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రోడ్డు ప్రమాద ఘటనపై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటి నా స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ వారి పోలీసు సిబ్బందిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి అభినందించారు.

గాయపడిన వారంతా పుట్టపర్తి మండలం రాచువారి పల్లి ,వెంకట గారి పల్లి చెందిన సాయినాథ్ ఎర్రంపల్లి మధు రాచువారి పల్లి మనోహర్ చంద్ర వెంకట గారి పల్లి చెందిన వెంకటరాముడు ఉన్నారు. గాయపడిన క్షతగాత్రులను మూడు ప్రత్యేక అబులెన్స్ వాహనాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ల సహాయంతో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ కొత్తచెరువు సీఐ ఇందిరా ప్రత్యేక చొరవతో ఐదు మంది క్షతగాత్రులను ప్రాణాలనుంచి కాపాడారు. వీరితోపాటు కొత్తచెరువు చెందిన టిడిపి నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు పుట్టపర్తి అంబులెన్స్ రమేష్ కొత్తచెరువు టిడిపి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## పేకాట రాయుళ్ల అరెస్ట్

### 1లక్ష,50 వేల 600 రూపాయలు స్వాధీనం

**బెలుగుప్ప నవంబర్ 1 మనం న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ శివ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేసి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎస్ఐ శివ తెలిపిన వివరాల మేరకు రామ సాగరం గ్రామ శివారులో 10 మంది పేకాట రాయులు పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వారి ని అరెస్ట్ చేసి వారి నుండి 1లక్ష, 50 వేల 600 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాకుండా 8 ద్విచక్ర వాహనాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నితీష్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని వెయ్యి మొక్కలు పంపిణీ..



**కొత్తచెరువు నవంబరు01మనం న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ నితిన్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తచెరువులో వెయ్యి మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్మ పాల్యం లోని యువత మొక్కలు నాటారు. ప్రతి యువత ఉమ్మడి అనంతపురం జిల్లాలో తన స్నేహితుల జన్మదినాన్ని, తల్లితండ్రుల జన్మదినాన్ని నాయకుల జన్మదిన పురస్కరించుకుని విరివిగా మొక్కలు నాటాలని,అదే ఈ జిల్లాకు శ్రేయస్కరమని ఆయన తెలియజేశారు. గౌరీ నోముల సందర్భంగా.. కొత్తచెరువమ్మ గుడి దగ్గర పూజకు వచ్చిన భక్తులు మొక్కలు నాటుతామని తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయుడు,మిత్ర ,ఉపేంద్ర రాకేష్, బిట్టు, గణేష్, శారద ,అభి ,అనిల్, గణేష్. పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు సిలిండర్లు

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి నవంబర్1 మనం న్యూస్:** రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రభుత్వం అప్పుల్లో ఉన్న ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నామన్నారు. ఆనాడు చంద్రబాబు మహిళలు పడుతున్న ఇబ్బందులు చూసి కట్టెల పొయ్యలు లేకుండా మహిళలు పొగ బారిన పడి ఇబ్బందులు పడుతున్న మహిళలకు దీపం పథకం కింద ఆనాడు మహిళలకు చంద్రబాబు గ్యాస్ పంపిణీ చేశారన్నారు. ఉచిత గ్యాస్ కంపెనీలో లబ్ధిదారులు ఏవైనా సమస్యలు వస్తే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ఉచిత గ్యాస్ పొందిన వారికి 48 గంటల్లో సబ్సిడీ వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. సంపద సృష్టించి సంక్షేమ ఫలాలు అందించడమే చంద్రబాబు లక్ష్యమని ఆయన తెలిపారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల బండిల కూటం ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో 1000 రూపాయలు పింఛను పెంచడానికి ఐదు సంవత్సరాలు తీసుకున్నాడని నాడు హామీలో భాగంగా ఒకేసారి వేయి రూపాయలు పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్. కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్. మైనార్టీ నాయకుడు చాంద్ బాషా. సిరాజ్. మాజీ కౌన్సిలర్ ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ

**కనేకల్ నవంబర్ 1 మనం న్యూస్ :**

సూపర్-6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లను పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కనేకల్ మండలం కేంద్రంలోని స్థానిక ఇండేన్ గ్యాస్ కార్యాలయం నందు అక్కడి కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం-2 పథకం కింద అర్హులైన వారికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ ఫణి కుమార్ హాజరయ్యారు. అనంతరం సిబ్బంది తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు తహసీల్దార్ చేతుల మీదుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్యాస్ కార్యాలయ సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ సర్పంచ్ ఆనంద్, టిడిపి నాయకులు బిటి రమేష్, రైస్ మిల్ చంద్ర, ఎక్స్ ఎంపీపీ మాబు సాబ్,అనిల్ చౌదరి,ముజ్జు,ఈరప్ప, గ్రామ రెవెన్యూ అధికారి పవన్ కుమార్, కనేకల్ మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్. ప్రసాద్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఇప్పుడు దీపం పథకం ప్రారంభోత్సవంలా నెలకో పండగలా పథకాలిస్తున చంద్రన్న ,ఈశ్వర్

**పామిడి నవంబర్ 01 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను ఉద్దేశించి అమలు చేసిన మహొత్తరమైన కార్యక్రమమే అని ఈశ్వర్ మాట్లాడుతూ దీపం పథకం కింద అమలు చేసిన కార్యక్రమం అందుకే శుక్రవారం స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర ఏర్పాటు చేసిన సభలో దీపం.02 వ పథకాన్ని పామిడి ఇంచార్జ్ గుమ్మనురు ఈశ్వర్ టీడీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరామ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు దీపం పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో మహిళల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం దీపం పథకాన్ని తీసుకొచ్చారని ఈరోజు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా దీపం - 2 పథకాన్ని ప్రారంభించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనప్పటికీ నిలబెట్టుకోవడం కోసం మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో దీపం పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రారంభించారు అన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అన్నారు. ఆనంతరం అర్హులైన గ్యాస్ లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు మహిళలు, అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొత్త రేషన్ కార్డులు

**కొత్త కార్డులలో చేర్పులు తొలగింపులు త్వరలో ప్రక్రియ**

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 ప్రారంభం**

**జిల్లాలో సజావుగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 అమలుకు చర్యలు**

**ఎవరికైనా ఫిర్యాదులు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**ఉరవకొండ, నవంబర్ 01 : మనం న్యూస్ :** జిల్లాలో సజావుగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 అమలుకు కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" దీపం-2ను దీపావళి కానుకగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి లాంఛనంగా ప్రారంభించారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 జిల్లా స్థాయి ప్రారంభ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఉపయోగపడే పథకంలో అందించే మూడు సిలిండర్లను సొంత ఉపయోగానికి వాడుకునే వారికి అందరికీ అందిస్తామన్నారు. దీపం-2 కింద లబ్ది పొందాలంటే బియ్యం కార్డు ఉండాలన్నారు. అన్ని అర్హతలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి ప్రభుత్వం కొత్త బియ్యం కార్డు ఇవ్వడం జరుగుతుందని, కార్డులో కుటుంబ సభ్యులను చేర్పించాలన్న, తొలగించాలన్న, కొత్త సభ్యున్ని చేర్చాలన్నా రోజు జరగాల్సిన ప్రక్రియని, కొత్త కార్డు రావాలంటే ఆర్డిఓ, తహసిల్దార్లు అన్ని వివరాలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 1,85,246 మంది లబ్ధిదారులు ఉన్నారని, ఉరవకొండ నియోజకవర్గంలో 17,045 మంది కార్డుదారులు ఉన్నారన్నారు. ఏజెన్సీల ద్వారా దరఖాస్తు చేస్తూ సిలిండర్లు తెచ్చుకోవాలన్నారు. ఉరవకొండ శ్రీ సత్యసాయి ఎంటర్ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీకి 14,870 కార్డులు వస్తాయని, నియోజకవర్గంలో మొత్తం మూడు ఏజెన్సీలు దీపం-2 పథకం కింద సేవలు అందిస్తాయన్నారు. ఈ పథకంకి సంబంధించి ఎవరికైనా ఫిర్యాదులు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, లేదా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు




తెలుపవచ్చన్నారు. సచివాలయంలో కూడా ఆర్టిజిఎస్ పోర్టల్ లో నమోదు చేసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్ ప్రతిరోజు, జిల్లా కలెక్టర్ వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించే ప్రణాళిక పెట్టుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, మధ్యాహ్నం వరకు 86.97 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసి అగ్రస్థానంలో జిల్లా ఉందన్నారు. అన్ని పథకాలలోనూ జిల్లా టాప్-3 స్థానంలో ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో ఇప్పటికే అనంతపురం, గుంతకల్లు డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించామని, నియోజకవర్గాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు రోజువారి సమస్యలు మరియు సేవలకు సంబంధించి టాప్ 100 సర్వీసులను మండల స్థాయిలో పరిష్కారం అయ్యేలా తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో సర్వీసులకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేశామని, జిల్లా కేంద్రానికి వచ్చినా మండలంలోనే సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో మరింత నాణ్యత రావాలన్నారు. సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతోందని, జిల్లాను ప్రగతి బాటలో వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నారు.

అనంతరం పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా లబ్ధిదారురాలు మంజూష డబ్ల్యూ ఓ రామాంజనేయులు ఇంటి వద్దకు వెళ్లి దీపం-2 పథకం కింద గ్యాస్ సిలిండర్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి మరియు బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఎంపిపి నరసింహులు, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవి, సిఎస్డిటి రాము, మండల నాయకులు దేవినేని పురుషోత్తం, నాగరాజు, ఎస్.రత్నమ్మ, రామాంజనేయులు, కేశవనాయక్, మహిళా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ

- ఎన్నికల హామీలలో ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తాం
- అర్హులైన వారందరికీ అన్ని పథకాలు అందిస్తాం
- పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం
- టిడిపి జిల్లా కార్యదర్శి బి. మల్లికార్జున



బెలుగుప్ప నవంబర్ 1 మనం న్యూస్ : ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపి పంపిణీ చేస్తున్నామ ని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు కూడా తమ ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సహాయ సహకార అందిస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం తెలుగు మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అర్హులైన వారికి ఉచిత సిలిండర్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 అందించడం జరిగింది. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ షేక్ షఫీ, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పావతి, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, జిల్లా నాయకులు రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు సుధీర్, వన్నూరు స్వామి, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ సూపర్ బి6 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా మహిళలకు ఉచిత సిలిండర్ అందించడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం పండగ వాతావరంలో జరుపుకుంటున్నామన్నారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మండలానకి మూడు కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడం, అలాగే మండలంలో పెంచిన పింఛన్లు 4000 రూపాయలు ప్రతి నెల ఒకటో తేదీ అందించడం, గ్రామంలో ఎల్ఈడి బల్బులు మూడు రోజుల్లో ప్రతిపోల్ కు వేయించడం జరుగుతుందన్నారు, గత ప్రభుత్వంలో వాలంటరీ ద్వారా రెండు మూడు రోజుల్లో పింఛన్లు అందించే వారిని, టిడిపి ప్రభుత్వంలో వాలంటరీ లేకున్నాప్రభుత్వ ఉద్యోగులచే ఒకేరోజు 99% పెన్షన్ అందిస్తున్నామన్నారు , మండలానికి బస్సు సౌకర్యం లేక చాలామంది ఇబ్బంది పడుతున్న గత ప్రభుత్వం బస్సులను కూడా వేయించలేకపోయిందని కానీ టిడిపి ప్రభుత్వంలో త్వరలోనే 7 కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం జరుగుతుందన్నారు, మండలంలోని మూడు ప్రధానమైనరోడ్ల మరమ్మతుల కోసం 90 లక్షలు నిధులతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు త్వరలోనే పనులు ప్రారంభిస్తారు అన్నారు, అలాగే బూదుగుమ్మ బ్రిడ్జి నిర్మాణాల్లో భాగంగా బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, మంజూరైన వెంటనే టెండర్లు పిలిచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు అనంతరం అధికారులు నాయకులు కలిసి ఉచిత సిలిండర్లను మహిళలబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీఓ సూర్య, ఏపిఎం సురేఖ, సీనియర్ అసిస్టెంట్ శర్మ, మహిళా సంఘ సభ్యులు, నాయకులు వీరాంజనేయులు, సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకీ పోలీస్ బాస్ ఎవరు..?

**సిఐ నియామకంలో దాగుడుమూతలు**

**అధికారి జాయినింగ్ కు నో ఎంట్రీ**

**ఇక నియామకం లేనట్లేనా..?**

**ఇంచార్జ్ అధికారులతోనే సరి పెట్టుకుంటారా..**

**తెరపైకి సిఐ శివరాముడు**

**ముదిగుబ్బ నవంబర్ 1, మనం న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అధికారులను బదిలీలు చేయడం సహజమే. ప్రజా ప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న అధికారులను నియమించుకోవడం కూడా సర్వసాధారణం. అయితే కూటమి అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు నెలలు అయింది. ప్రభుత్వానికి కీలకంగా వున్న రెవెన్యూ, పోలీస్ శాఖల్లో పలువురు అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్ఐ స్థాయి నుంచి డిఎస్పి, ఎస్పీ స్థాయిల అధికారుల వరకు ప్రభుత్వం స్థాన చలనం కల్పించింది.

అయితే ముదిగుబ్బ మండలంలో మాత్రం పోలీసు ఉన్నతాధికారి నియామకంలో దాగుడుమూతలు ఎందుకు ఆడుతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ ను గడిచిన సార్వత్రిక ఎన్నికలకు ముందే అప్ గ్రేడ్ స్థాయి కల్పించారు. గతంలో ఇక్కడ సిఐగా పనిచేసిన యతీంద్రను స్థాన చలనం కల్పించారు. సుమారు మూడు నెలలుగా ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. రెండు నెలల కిందట జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా మదనపల్లి టు టౌన్ లో పనిచేస్తున్న సిఐ శేఖర్ ను ఇక్కడికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

అయితే ఇప్పటికీ ఆ అధికారి ఇక్కడ జాయినింగ్ కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ సర్కిల్ కు వచ్చేందుకు ఆయన ఇష్ట పడలేదా..? లేక ప్రజాప్రతినిధులు ఆయన జాయినింగ్ కు అడ్డు పడ్డారా..? అన్నది రాజకీయ నాయకులకే ఎరుక. ఇదిలావుండగా చివరకు ఆ సిఐ డీఓ రద్దయింది. ఆఖరుకు ఆయనకు అనంతపురం రూరల్ సర్కిల్ కు పోస్టింగ్ లభించింది. దీంతో సుమారు రెండు వారాల కిందట ఆయన బాధితులు స్వీకరించారు.




ఇక్కడ మాత్రం ముదిగుబ్బ రూరల్ సర్కిల్ లో పనిచేస్తున్న సిఐ శ్యామ్ రావు ను అధికారులు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. రూరల్ సర్కిల్ పరిధిలో పట్నం, తాడిమర్రి పోలీస్ స్టేషన్లు వస్తాయి. అక్కడ శాంతిభద్రతలతో పాటు పర్యవేక్షణ కూడా వుంది. దీనికి తోడు అర్బన్ బాధ్యతలు కూడా అప్పగిస్తే రెండు సర్కిళ్లకు ఒకే అధికారి బాధ్యతలు చేపట్టడం రెండు గుర్రాలపై స్వారీ చేయడం కష్టతరం కావడం జరుగుతోంది.

**తెరపైకి సిఐ శివరాముడు:**

ఇలాంటి పరిస్థితుల్లో అర్బన్ పోలీస్ స్టేషన్ కు సిఐగా శివరాముడును నియమించ నున్నారనే వార్త వినబడుతోంది. ఈ మేరకు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. శివరాముడు అధికారిని ముదిగుబ్బ అర్బన్ సర్కిల్ బాధ్యతలు అప్పగించేందుకు దాదాపుగా ఈయన పేరు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అధికారి అయితే ముదిగుబ్బకు సరిపోతారన్న ఆలోచనలు కూడా రాజకీయ వర్గాల్లో గుస గుసలు. ఏది ఏమైనా అర్బన్ స్థానాన్ని భర్తీ చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

# ప్రతి పేదవాడికి చంద్రన్న ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు చేసి అందించాలి ప్రభాకర్ చౌదరి

**పింఛన్ అర్హులకు ఒకటవ తేదీ వచ్చిందంటే వారి ముఖాల్లో చిరునవ్వులే**



పామిడి నవంబర్ 01 మనం న్యూస్ : స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం నాడు పింఛన్ల కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది ఉదయం 6 గంటల నుండే అధికారులు పింఛన్ అర్హుదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని,ప్రజల మొహాల్లో చిరునవ్వులు చిందించాలన్నదే చిరకాల కళ అని అన్నారు. సామాజిక పింఛన్లు రెట్టింపు చేయడంతో పేదల మొహాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, హామీలను అమలు చేసేలా చూస్తామని చెప్పారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతినెలా ప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు 4000, వికలాంగుల పింఛన్లు 6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు,డయాలసిస్ రోగులకు 10000, 15000, పెంచి పేదలకు అందించడానికి టిడిపి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని అవ్వ తాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అక్కా చెల్లెమ్మలకు ఇంటి పెద్ద అన్నయలా అండగా ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పల్లాలు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.కులం, మతం, ప్రాంతం,వర్గాలు,చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేటి నుండి కార్తీకమాసం ప్రారంభం

## కార్తీక మాసము ముప్పది రోజులు నెలలో పాటించవలసిన నియమాలు

**మడకశిర,నవంబర్ 01,మనంన్యూస్:** శివుడికి ఎంతో పవిత్రమైన మాసం కార్తీకమాసం. ఈ ముప్పై రోజుల్లో మనం ఆచరించాల్సిన ఆచారాలు, పూజలు, దాన, ధర్మాలు, నిషేదాలు పాఠకుల కోసం మనం అందిస్తున్న శీర్షిక.

మొదటి రోజు: నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, చద్ది. ఎంగిలి. చల్లని వస్తువులు
దానములు: నెయ్యి, బంగారం
పూజించాల్సిన దైవము: స్వధా అగ్ని
జపించాల్సిన మంత్రము: ఓం జాతవేదసే స్వధాపతే స్వాహా
ఫలితము: తేజోవర్ధనము

2 వరోజు:
నిషిద్ధములు: తరగబడిన వస్తువులు
దానములు: కలువపూలు, నూనె, ఉప్పు
పూజించాల్సిన దైవము: బ్రహ్మ
జపించాల్సిన మంత్రము: ఓం గీష్పతయే - విరించియే స్వాహా
ఫలితము: మనః స్థిమితము

3 వ రోజు:
నిషిద్ధములు: ఉప్పు కలిసినవి, ఉసిరి
దానములు: ఉప్పు
పూజించాల్సిన దైవము: పార్వతి
జపించాల్సిన మంత్రము: ఓం పార్వత్యై - పరమేశ్వర్యై స్వాహా
ఫలితము: శక్తి, సౌభాగ్యము

4 వ రోజు:
నిషిద్ధములు: వంకాయ, ఉసిరి
దానములు: నూనె, పెసరపప్పు
పూజించాల్సిన దైవము: విఘ్నేశ్వరుడు
జపించాల్సిన మంత్రము: ఓం గం గణపతయే స్వాహా
ఫలితము: సద్బుద్ధి, కార్యసిద్ధి

5 వ రోజు: నిషిద్ధములు: పులుపుతో కూడినవి
దానములు: స్వయంపాకం, విసనకర్ర
పూజించాల్సిన దైవము : ఆదిశేషుడు
జపించాల్సిన మంత్రము :- (మంత్రం అలభ్యం, ప్రాణాయామం చేయాలి)
ఫలితము: కీర్తి

6 వ రోజు:నిషిద్ధములు: ఇష్టమైనవి, ఉసిరి
దానములు: చిమ్మిలి
పూజించాల్సిన దైవము: సుబ్రహ్మణ్యేశ్వరుడు
జపించాల్సిన మంత్రము: ఓం సుం.బ్రం. సుబ్రహ్మణ్యాయ స్వాహా
ఫలితము: సర్వసిద్ధి, సత్సంతానం, జ్ఞానలబ్ధి

7 వ రోజు:
నిషిద్ధములు: పంటితో తినే వస్తువులు, ఉసిరి
దానములు: పట్టుబట్టలు, గోధుమలు, బంగారం
పూజించాల్సిన దైవము: సూర్యుడు
జపించాల్సిన మంత్రము ఓం. భాం. భానవే స్వాహా
ఫలితము: తేజస్సు, ఆరోగ్యం

8 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, మద్యం, మాంసం
దానములు: తోచినవి - యథాశక్తి
పూజించాల్సిన దైవము: దుర్గ
జపించాల్సిన మంత్రము: ఓం - చాముండాయై విచ్చే - స్వాహా
ఫలితము: ధైర్యం, విజయం



9 వ రోజు:
నిషిద్ధములు: నూనెతో కూడిన వస్తువులు, ఉసిరి
దానములు: మీకు ఇష్టమైనవి పితృ తర్పణలు
పూజించాల్సిన దైవము: అష్టవసువులు - పితృ దేవతలు
జపించాల్సిన మంత్రము: ఓం అమృతాయ స్వాహా - పితృదేవతాభ్యో నమః
ఫలితము: ఆత్మరక్షణ, సంతాన రక్షణ

10 వ రోజు:
నిషిద్ధములు: గుమ్మడికాయ, నూనె, ఉసిరి
దానములు: గుమ్మడికాయ, స్వయంపాకం, నూనె
పూజించాల్సిన దైవము: దిగ్గజాలు
జపించాల్సిన మంత్రము: ఓం మహామదేభాయ స్వాహా
ఫలితము: యశస్సు - ధనలబ్ధి

11 వ రోజు:
నిషిద్ధములు పులుపు, ఉసిరి
దానములు: వీభూదిపండ్లు, దక్షిణ
పూజించాల్సిన దైవము: శివుడు
జపించాల్సిన మంత్రము: ఓం రుద్రాయస్వాహా, ఓం నమశ్శివాయ
ఫలితము: ధనప్రాప్తి, పదవీలబ్ధి

12 వ రోజునిషిద్ధములు: ఉప్పు, పులుపు, కారం, ఉసిరి
దానములు: పరిమళద్రవ్యాలు, స్వయంపాకం, రాగి, దక్షిణ
పూజించాల్సిన దైవము: భూదేవీసహిత శ్రీమహావిష్ణు లేక కార్తీక దామోదరుడు
జపించాల్సిన మంత్రము: ఓం భూర్భువర్విష్ణవే వరాహాయ కార్తీక దామోదరాయ స్వాహా
ఫలితము: బంధవిముక్తి, జ్ఞానం, ధన ధాన్యాలు

13 వ రోజు:
నిషిద్ధములు: రాత్రి భోజనం, ఉసిరి
దానములు: మల్లె, జాజి వగైరా పూవులు, వనభోజనం
పూజించాల్సిన దైవము: మన్మథుడు
జపించాల్సిన మంత్రము: ఓం శ్రీ విరిశరాయ నమః స్వాహా
ఫలితము: వీర్యవృద్ధి, సౌందర్యం.

14 వ రోజు: నిషిద్ధములు: ఇష్టమైన వస్తువులు, ఉసిరి
దానములు :- నువ్వులు, ఇనుము, దున్నపోతు లేదా గేదె
పూజించాల్సిన దైవము: యముడు
జపించాల్సిన మంత్రము :- ఓం తిలప్రియాయ సర్వ సంహార హేతినే స్వాహా
ఫలితము: అకాలమృత్యువులు తొలగుట

15వ రోజు:
నిషిద్ధములు: తరగబడిన వస్తువులు
దానములు: కలువపూలు, నూనె, ఉప్పు
'ఓం శ్రీ తులసీథాత్రీ సమేత కార్తీక దామోదరాయ నమః'

16 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, చద్ది ,ఎంగిలి, చల్ల
దానములు: నెయ్యి, సమిధలు, దక్షిణ, బంగారం
పూజించాల్సిన దైవము: స్వాహా అగ్ని
జపించాల్సిన మంత్రము :- ఓం స్వాహాపతయే జాతవేదసే నమః
ఫలితము: వర్చస్సు, తేజస్సు ,పవిత్రత.

17 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, చద్ది, ఎంగిలి, చల్ల మరియు తరిగిన వస్తువులు
దానములు: ఔషధాలు, ధనం
పూజించాల్సిన దైవము: అశ్వినీ దేవతలు
జపించాల్సిన మంత్రము: ఓం అశ్విన్యౌవైద్యౌ తేనమః స్వాహా
ఫలితము: సర్వవ్యాధీనివారణం ఆరోగ్యం

18 వ రోజు:
నిషిద్ధములు: ఉసిరి
దానములు: పులిహోర, అట్లు, బెల్లం
పూజించాల్సిన దైవము: గౌరి
జపించాల్సిన మంత్రము: ఓం గగగగ గౌర్యై స్వాహా
ఫలితము: అఖండ సౌభాగ్య ప్రాప్తి

19 వ రోజు:
నిషిద్ధములు: నెయ్యి, నూనె, మద్యం, మాంసం, మైధునం, ఉసిరి
దానములు: నువ్వులు, కుడుములు
పూజించాల్సిన దైవము: వినాయకుడు
జపించాల్సిన మంత్రము :- ఓం గం గణపతయే స్వాహా
ఫలితము: విజయం, సర్వవిఘ్న నాశనం

20 వ రోజు:
నిషిద్ధములు: పాలుతప్ప - తక్కినవి
దానములు:గో, భూ, సువర్ణ దానాలు
పూజించాల్సిన దైవము: నాగేంద్రుడు
జపించాల్సిన మంత్రము: ఓం సర్పాయ మహాసర్పాయ దివ్యసర్పాయపాతుమాం
ఫలితము: గర్భదోష పరిహరణం, సంతానసిద్ధి

21 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, ఉప్పు, పులుపు, కారం
దానములు: యథాశక్తి సమస్త దానాలూ
పూజించాల్సిన దైవము: కుమారస్వామి
జపించాల్సిన మంత్రము: ఓం సాం శరవణ భవాయ కుమారాయ స్వాహా
ఫలితము: సత్సంతానసిద్ధి, జ్ఞానం, దిగ్విజయం

22 వ రోజు:
నిషిద్ధములు: పంటికి పనిచెప్పే పదార్థాలు, ఉసిరి
దానములు: బంగారం, గోధుమలు, పట్టుబట్టలు
పూజించాల్సిన దైవము: సూర్యుడు
జపించాల్సిన మంత్రము: ఓం సూం - సౌరయే స్వాహా, ఓం భాం - భాస్కరాయ స్వాహా
ఫలితము: ఆయురారోగ్య తేజో బుద్ధులు

23 వ రోజు:
నిషిద్ధములు: ఉసిరి, తులసి
దానములు: మంగళ ద్రవ్యాలు
పూజించాల్సిన దైవము: అష్టమాతృకలు
జపించాల్సిన మంత్రము: ఓం శ్రీమాత్రే నమః , అష్టమాతృ కాయ స్వాహా
ఫలితము: మాతృరక్షణం, వశీకరణం

24 వ రోజు:
నిషిద్ధములు: మద్యమాంస మైధునాలు, ఉసిరి
దానములు: ఎర్రచీర, ఎర్ర రవికెలగుడ్డ, ఎర్రగాజులు, ఎర్రపువ్వులు
పూజించాల్సిన దైవము: శ్రీ దుర్గ
జపించాల్సిన మంత్రము: ఓం అరిషడ్వర్గవినాశిన్యై నమః శ్రీ దుర్గాయై స్వాహా
ఫలితము: శక్తిసామర్ధ్యాలు, ధైర్యం, కార్య విజయం

25 వ రోజు:
నిషిద్ధములు: పులుపు, చారు - వగయిరా ద్రవపదార్థాలు
దానములు: యథాశక్తి
పూజించాల్సిన దైవము: దిక్పాలకులు
జపించాల్సిన మంత్రము ఓం ఈశావాస్యాయ స్వాహా
ఫలితము: అఖండకీర్తి, పదవీప్రాప్తి

26 వ రోజు:
నిషిద్ధములు: సమస్త పదార్థాలు
దానములు: నిలవవుండే సరుకులు
పూజించాల్సిన దైవము: కుబేరుడు
జపించాల్సిన మంత్రము: ఓం కుబేరాయవై శ్రవణాయ మహారాజాయ స్వాహా
ఫలితము: ధనలబ్ది, లాటరీవిజయం, సిరిసంపదలభివృద్ధి

27 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, వంకాయ
దానములు: ఉసిరి, వెండి, బంగారం, ధనం, దీపాలు
పూజించాల్సిన దైవము: కార్తీక దామోదరుడు
జపించాల్సిన మంత్రము :- ఓం శ్రీభూతులసీ ధాత్రీసమేత కార్తీక దామోదరాయ స్వాహా
ఫలితము: మహాయోగం, రాజభోగం, మోక్షసిద్ధి

28 వ రోజు:
నిషిద్ధములు: ఉల్లి, ఉసిరి, సొర, గుమ్మడి ,వంకాయ
దానములు: నువ్వులు, ఉసిరి
పూజించాల్సిన దైవము: ధర్ముడు
జపించాల్సిన మంత్రము :- ఓం ధర్మాయ, కర్మనాశాయ స్వాహా
ఫలితము: దీర్ఘకాల వ్యాధీహరణం

29 వ రోజు:
నిషిద్ధములు: పగటి ఆహారం, ఉసిరి
దానములు: శివలింగం, వీభూది పండు, దక్షిణ, బంగారం
పూజించాల్సిన దైవము :- శివుడు (మృత్యుంజయుడు)
జపించాల్సిన మంత్రము: ఓంత్రియంబకం యజామహే సుగంధం పుష్టివర్ధనం, ఉర్వారుకమివ బంధనాన్మృత్యో ర్ముక్షీయ మామృతాత్
ఫలితము: అకాలమృత్యుహరణం, ఆయుర్వృద్ధి, ఆరోగ్యం, ఐశ్వర్యం.

30 వ రోజు:
నిషిద్ధములు: పగటి ఆహారం, ఉసిరి
దానములు: నువ్వులు, తర్పణలు, ఉసిరి
పూజించాల్సిన దైవము: సర్వదేవతలు ం పితృ దేవతలు
జపించాల్సిన మంత్రము: ఓం అమృతాయ స్వాహా మమసమస్త పితృదేవతాభ్యో నమః
ఫలితము: ఆత్మస్థయిర్యం, కుటుంబక్షేమం.

సమాచార సేకరణ:
**కె. సిద్దేశ్ కుమార్ ,** సీనియర్ జర్నలిస్టు.

## మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించింది.. -చంద్రబాబే..

### పుట్టపర్తి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి నవంబర్ 1 మనం న్యూస్ :** ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్నఇబ్బందులు గమనించి.. పేదల ఇంటి ముంగిటకు గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం శుక్రవారం పుట్టపర్తిలో అట్టహాసంగా ప్రారంభమైంది. పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం లో ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పథకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు. అనంతరం ఎనుములపల్లి లో ఆర్డీఓ తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుల





ఇంటింటికి వెళ్లి గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గతంలో కట్టెల పొయ్యి పొగతో ఇబ్బంది పడుతున్న మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్ అందించి మహిళలకు విముక్తి కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందన్నారు. అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించి ఆర్థిక భారం నుంచి పేదలను గట్టెక్కించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా కూటమి ప్రభుత్వం ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 2,684కోట్లు ఖర్చువుతోందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 876 రూపాయలు ఉండగా.. ఇందులో కేంద్రం 25రూపాయలు ఇస్తోందని.. 851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48గంటల్లో మీ అకౌంట్లోకి నేరుగా జమ అవుతుందని వివరించారు. అయితే గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగించడం వలన.. ఎంతో మంది టీడీపీ, బీజేపీ, జనసేన సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోయాయన్నాని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం పెంచిన పింఛన్లు కూడా అందడం లేదని.. అలాగే ప్రస్తుతం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు కూడా అందే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అలాంటి అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి నూతన పింఛన్లతోపాటు కొత్త గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.





# నిండుకుండల ధర్మవరం చెరువు..

## జల హారతి ఇచ్చిన.. మంత్రి సత్య కుమార్ యాదవ్.

**ధర్మవరం నవంబర్ 1 మనం న్యూస్ :** ధర్మవరం చెరువు, మరియు రేగాటి పల్లి చెరువులు నిండి మరవపారుతున్న సందర్భంగా శుక్రవారం మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ రేగాటిపల్లి మరియు ముచ్చురామి ఎస్సీ కాలనీ లోని సి సీ రోడ్ల కు శంకుస్థాపన చేశారు.

తరువాత మంత్రి ముచ్చురామి గ్రామంలో ఉన్న బ్రిడ్జిని సందర్శించారు, గ్రామ అభివృద్ధి పైనే తన దుష్టెంతా, స్థానిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు ఎంతో ఆనందంగా ఉందన్నారు మరియు వారు చేసిన అభ్యర్థనలకు స్పందిస్తూ, మంత్రి భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను సేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.